నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 21, మార్చి 2024 | 16 పేజీలు






రంజాన్ వేళలు

ఇఫ్తార్ సా॥ 06 : 33

సహర్ ఉ॥ 05 : 05

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణన్

పాల్గొన్న సిఎస్ శాంతి కుమారి




9లో...

## గ్యారెంటీలతో ఎన్నికల బరిలోకి కాంగ్రెస్

### 25 హామీలతో మ్యానిఫెస్టో సిద్ధం

- రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీలు
- ఎన్నికల సమాయత్తం అవుతున్న కాంగ్రెస్






ప్రభాతవార్త, సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో మరో సారి గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రజల ముందుకు వెళ్ళేందుకు సమాయత్తం అవుతుంది. ఇప్పటికే రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను అమలుకు హామీ ఇచ్చి నాలుగు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేస్తుంది. లోక్‌సభ ఎన్నికలలో గ్యారెంటీలను ప్రజలకు తెలియపరిచి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇంటింటికి గ్యారెంటీ పేరుతో ఐదు న్యాయాలు, 25 హామీలతో మ్యానిఫెస్టోను సిద్ధం చేసి ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయనుంది. జాతీయ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టో లోక్‌సభ ఎన్నికల్లో ఎంత మేరకు ప్రయోజనం కలగనుందో వేచి చూడాలి. ఇప్పటికే ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. ఎక్కడ చూసి జోడో యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

2వ పేజీలో...

## ఏడాదిన్నరగా ఎదురుచూపులే



### జిల్లాలో పేరుకుపోయిన రూ.29.92కోట్ల కమీషన్ చెల్లింపులు

భువనగిరి, ప్రభాతవార్త : రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు నిర్వహకులకు ఏడాదిన్నరగా ధాన్యం కొనుగోలు నిర్వహణ కమీషన్ కోసం ఏడాదిన్నరగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అందుబాటులోనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఐకేపీ, పీఏసీఎస్‌ల సారధ్యంలో 2017 నుంచి ధాన్యం కొనుగోళ్ళను నిర్వహిస్తుంది. అనేక వ్యయ ప్రయాసాల నడుమ కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తూకాలు వేసి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు మిల్లులకు ధాన్యాన్ని ఎగుమతి చేశారు. జిల్లాలో 84 ఐకేపీ, 218 పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా గత వానాకాలం సీజన్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేశారు.

2 లో..



### ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు అలసత్వం వహిస్తే

## సహించేది లేదు

మిర్యాలగూడ, ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ అధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం నడుస్తుందని, రైతుల ధాన్యం కొనుగోలులో మిల్లర్లు అలసత్వం వహిస్తే సహించేది లేదని, అవసరమైతే ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం, మిర్యాలగూడ మండలంలోని గూడూరు, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో పలు నిర్వహించిన ప్రైవేట్ కార్యక్రమాల్లో భాగంగా అయన రోడ్లపై మిల్లుల వద్ద అగి ఉన్న ధాన్యం ట్రాక్టర్లను సందర్శించారు.

9లో...

- మహర్షి మిల్లు సీజ్‌కు మంత్రి కోమటిరెడ్డి ఆదేశం
- రైతులను ఇబ్బందిపెడితే.. మిల్లులను సీజ్ చేస్తాం
- పలు దేవాలయాల్లో మంత్రి, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## గ్యారెంటీలతో ఎన్నికల బరిలోకి కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇంటింటికి గ్యారెంటీ పేరుతో ఐదు న్యాయాలు, 25 హామీలతో మ్యానిఫెస్టోను సిద్ధం చేసి ప్రజల ముందుకు వెళ్తుంది. పక్కా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కృషి చేస్తుంది. భాగి దారి న్యాయ్, కిసాన్ న్యాయ్, నారీ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, యువ న్యాయ్, పథకాలతో మ్యానిఫెస్టోను రూపొందించింది. రూ.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, పరీక్షల పేపర్‌లు లీక్ కాకుండా ప్రత్యేక చట్టం యువ న్యాయ్ కింద అమలు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథక మహిళా కార్యకర్తల వేతనాల రెట్టింపు, మహిళా న్యాయ్ కింద అమలు చేయనున్నారు. ఇందుకు ప్రత్యేక చట్టం కూడా తీసుకొస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు అంటున్నారు. కులగణన కూడా చేస్తామని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర శాసనసభలో కూడా కులగణన విషయమై తీర్మాణం చేశారు. కులగణన కూడా ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎంత మేరకు లబ్ది చేకూర్చుతుందో వేచి చూడాల్సి. కిసాన్ న్యాయ్‌లో భాగంగా మద్దతు ధరకు చట్టబద్ధత పంట నష్టానికి 30రోజుల్లో ధీమా పరిహారం, రైతుల రుణమాఫీకి ప్రత్యేక కమీషన్, ఏర్పాటు చేయనున్నారు. శ్రామిక్ న్యాయ్‌లో భాగంగా కార్మికులకు సంపూర్ణ ఆరోగ్య హక్కు చట్టం, ఉచితంగా పరీక్షలు, చికిత్స సర్జరీలు నిర్వహించనున్నారు. భాగిదారి న్యాయ్‌లో భాగంగా రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్‌లపై 50 శాతం కోటా పరిమితి ఎత్తివేత, ఏడాదిలోగా అటవీ హక్కుల చట్టం కింద ఉన్న వివాదాలను పరిష్కరించనున్నారు. ఇంతే కాకుండా అణగారిన వర్గాలు, మహిళలు, రైతులు కార్మికులు, యువత సంక్షేమానికి ఐదు న్యాయాలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఈ న్యాయాలు అమలు కానున్నాయి. 25 హామీలతో లోక్‌సభ ఎన్నికలలో ప్రజల ముందుకు వెళ్ళేందుకు సమాయత్తమైన కాంగ్రెస్ ఎంత మేరకు విజయం సాధిస్తుందో వేచి చూడాల్సిందే. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రకటనలో పార్టీ అధిష్టానం తలమునకలు అయ్యింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయించింది. భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించి ఎన్నికల బరిలోకి కాంగ్రెస్ అభ్యర్థులు దూకనున్నారు. ఏఐసీసీ ప్రకటించిన మ్యానిఫెస్టోతో పాటు రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రచారం చేసి ఎన్నికల్లో గెలుపొందేందుకు కాంగ్రెస్ శ్రేణులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్‌కు ఐదు న్యాయాలు, ఆరు గ్యారెంటీలు ఏ మేరకు కలిసి వస్తుందో వేచి చూడాల్సిందే.

## ఏడాదిన్నరగా ఎదురుచూపులే

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా 2022 -2023 ఖరీఫ్ పంట కాలంలో ఏ గ్రేడ్ కింద రూ.2,81,703 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బీ గ్రేడ్ కింద 1429 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు ఎగుమతి చేశారు. ఇందుకు గాను రైతులకు ప్రభుత్వం నుంచి 583 కోట్ల 22 లక్షల 58 వేల 760లను రైతుల ఖాతాలో జమ చేశారు. ఇందుకు ఏ గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాలు తూకం వేసినందుకు కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు రూ.32ల చొప్పున బీ గ్రేడ్ ధాన్యాన్ని తూకం వేసినందుకు రూ.31.25 పైసల చొప్పున కమీషన్ ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. 2022 -2023 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యాన్ని ఎగుమతి చేసినప్పుడు ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు రూ.8,67,52,928లను 2022 -2023 ఖరీఫ్ సీజన్‌లో ఏ గ్రేడ్ కింద రూ.148107 మెట్రిక్ టన్నుల, బీ.గ్రేడ్ కింద 2/6 242 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తూకం వేసి దాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేయగా ప్రభుత్వం నుంచి రూ.827,83,49,192లు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. ఇందుకు గాను ధాన్యం కొనుగోలు చేసిన నిర్వహకులకు ప్రభుత్వం నుంచి కమీషన్ రూపేన 11,76,42,734లు అందాల్సి ఉంది. 2023 -2024 ఖరీఫ్ పంట కాలంలో 216492 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద 48,304 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బీ గ్రేడ్ కింద తూకం వేసి బిల్లులను ప్రభుత్వ నిబంధనల మేరకు మిల్లులకు ఎగుమతి చేశారు. ఇందుకు గాను ప్రభుత్వం రూ.583,25,54,245లను రైతుల ఖజానాలో జమ చేసింది. రైతుల ధాన్యాన్ని తూకం వేసిన కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు రూ.8,49లక్షలు కమీషన్ ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. సుమారుగా నెలలు గడిచిపోతున్నా మహిళా సంఘాలకు, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ప్రభుత్వం నుంచి కింటాల ధాన్యం ఎగుమతి చేసినందుకు రూ.32ల చొప్పున, సుమారుగా రూ.28.92 కోట్ల మేర కమీషన్ ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సి ఉంది. ఎన్నో వ్యయ ప్రయాసాల నడుమ కొనుగోలు వద్ద పడిగాపులు ఉంచి ధాన్యాన్ని తూకం వేసి ఎగుమతి చేసిన ప్రభుత్వం నుంచి అందాల్సిన కమీషన్ ఏడాదిన్నరగా నిలిచిపోయినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మరో 15 రోజులలో యాసంగి పంట కాలం వస్తుండడంతో కొనుగోలు కేంద్రాలు నిర్వహించడానికి మహిళా సంఘాలు, పీఏసీఎస్ నిర్వహకులు ముందుకు రాని వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు లభించేలా నిరంతరం శ్రమిస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు బకాయి కమీషన్‌ను విడుదల చేసి ఏ మేరకు చేయూతను అందిస్తారో వేచి చూడాల్సిందే.

## వందరోజుల ప్రజా నాయకుని 100 ప్రశ్నల కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం



**నకిరేకల్, మార్చి 20, ప్రభాతవార్త:** నకిరేకల్ పట్టణంలోని నివాయక ఏసీ ఫంక్షన్ హాల్ జరిగిన పీపుల్స్ క్వశ్చన్ అవర్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రెస్ మీట్‌లో భాగంగా మాట్లాడుతూ...నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా, రాష్ట్రంలోనే డెవలప్‌లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా, కంటికి రెప్పలా ప్రజలను కాపాడుకుంట, నాటి గడీల పాలనను అంతం చేసి...నేడు ప్రజాపాలనకు పట్టం కట్టిన ప్రజల అభివృద్దే నా లక్ష్యం. పీపుల్స్ క్వశ్చన్ అవర్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రాల్లో బుధవారం నాడు ప్రజాపాలనకు వంద రోజుల ప్రజానాయకునికి 100 ప్రశ్నలు కార్యక్రమం మరయు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరిపాలనపై అభివీద్ధిపై ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీవేముల వీరేశంగ పాల్గొన్నారు. పాల్గొన్న నాయకులు బీసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య టిపిసిసి మెనీఫెస్టో కమిటీ మెంబర్ దామల శ్రీనివాస్ నకిరేకల్ యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవి-గంగాధర్ మరియు స్థానిక కౌన్సిలర్లు, నాయకుల ఈ సందర్భంగా పలువురు ప్రజలు అడిగిన ప్రశ్నలకు గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు సమాధానం చెప్పారు. వెంకటేష్ (నకిరేకల్ పట్టణం):- మీకు 68వేల మెజారిటి రావడం కారణం ఏమిటి? నల్గగొండ జిలాల్లో నకిరేకల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీకి బలం, కరోన విపత్తు సమయాల్లో నేను చేసిన సహాయం, ఈ రాష్టంలో ప్రజా పాలన రావాలని ప్రజలు భావించారు. కబట్టే ఈ నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు. గట్టు శ్యాంసుందర్ (నకిరేకల్ పట్టణం):- నకిరేకల్ పట్టణాని ఈ ఐదు సంవత్సరాలో ఏట్ల అభివృద్ధి చేస్తారు? సెంటర్‌లో రంగ్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు చాల ఇబ్బందులు పడుతునఆనరు కాబట్టి, ప్రజల అభిప్రాయం మేరకు రింగ్‌ను తొలగించడం జరిగింది. ముందుగా ఒక డెమోను పరనిశీలిస్తాం...తర్వాత నిర్మాణం చేస్తాం, ఇందిరమ్మ మధ్యలో ఏర్పాటు చేస్తాం...నకిరేకల్ మున్సిపాలిటీలో గతంలో పనులు నత్తనడకన జరిగాయి ఇప్పుడు వేగంగా జరుగుతున్నయ్.

**శ్రావణ్ కుమార్(నకిరేకల్ పట్టణం):** నకిరేకల్ పట్టణంలో యువతి చెడ్డ మార్గంలో పోతుంది? మన దగ్గర తీవ్రమైన గంజాయి సమస్య ఉన్నప్పుడు మనం 80 సీసి కెమెరాలు ఏర్పాటు చేసి పూర్తి నిఘా ఏర్పాటు చేయటంతో కొంచం కంట్రోల్ చేయగలిగినం. నకిరేకల్ నియోజకవర్గాన్ని మత్తుపదార్థల రహిత ప్రాంతంగా నిర్మూలన చేసి, యువతను కాపాడుకుంటాం. నియోజకవర్గ కేంద్రాల్లో బుధవారం నాడు ప్రజాపాలనకు వంద రోజుల ప్రజానాయకునికి 100 ప్రశ్నలు వేయగా వాటికి సమాధానం చెప్పి మరియు పరిపాలనపై అబివృద్ధిపై ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాదానం చెప్పి ఈ కార్యక్రమంలో నాయకులు మరియు పాల్గొన్నారు.



## మీడియా సర్టిఫికేషన్ అండ్ మనిటరింగ్ మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి





**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనల పరిశీలన, పెయిడ్ న్యూస్ పరిశీలనకై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగ జిల్లా కలెక్టర్ కార్యలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మరియు మానిటరింగ్ కలమిటి మరియు మీడియా సెంటర్‌ను బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మీడియా చానళ్ళలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా ఎం.సి.ఎం.సి ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రింట్ మీడియాలో ప్రచురితమైన ప్రకటనలను, అలాగే పెయిడ్ న్యూస్ పరిశీలించేందుకు ఎం.సి.ఎం.సి పనిచేస్తుందని, దీంతో పాటు ఎన్నికలకు సంబంధించి సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు మీడియా ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.ఎం.సి మెంబర్ సెక్రటరీ , డిపిఆర్ఓయు వెంకటేశ్వర్లు, మీడియా రిలేషనన్స్ నోడల్ అధికారి జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరవు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, మార్చి 20 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడైన చర్ల మండలం ఎర్రంపాడు గ్రామానికి చెందిన మడివి బుద్ర అలియాస్ కృష్ణ జిల్లా పోలీసులు, 141 బెటాలియన్, సీఆర్‌పీఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోవడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు బుధవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. మడవి బుద్ర అలియాస్ కృష్ణ 2010వ సంవత్సంలో చర్ల - శబరి ఏరియా కమిటీలో చేరి 2015వ సంవత్సరానికి వరకు దళ సభ్యునిగా పనిచేశాడు. 2015వ సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యునిలా ప్రమోషన్ పొంది తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ ప్రెస్ టీం బాధ్యతలను నిర్వహించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులైన హరిభూషణ్, బండి ప్రకాష్, దామోదర్ లాంటి అగ్రనాయకుల దగనగర పనిచేస్తూ మావోయిస్టు పార్టీకి సంబంధించినర విప్లవ సాహిత్యాన్ని, ప్రెస్‌నోట్లను, కరపత్రాలను తయారు చేస్తుండేవారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం పోలీసులు, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను ఆకర్షితుడై స్వచ్ఛందంగా జిల్లా పోలీస్ అధికారులు ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తరపున ఇతనిపై రూ.4 లక్షల రివార్డు ఉంది. ఈ సందర్భంగా ఆయనకు రివార్డును అందించారు. గత కొంత కాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసి ప్రజల్లో ఆదరణ నమ్మకం కోల్పోయి ఛత్తీస్‌గఢ్ ప్రాంతానికి మాత్రమే పరిమితమైందని అన్నారు.

## పోషకాహారాన్ని తీసుకోవాలి

**: అంగన్‌వాడి సూపర్‌వైజర్ లలిత**

*బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త*



మహిళలు గర్భిణీలు పిల్లలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌కి లలిత పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో బుధవారం గల అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలను సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం విజయశ్రీ, అంగన్‌వాడి టీచర్లు ఎ.శోభారాని, రమీమున్నీసాబేగం, ఎం.అనూష, ఉప్పల అమల, ఆశా వర్కర్లు పి.లావణ్య, కె.బాల మణి, ఆయాలు సిహెచ్.గోపమ్మ, పిల్లలు, తల్లులు తదితరులున్నారు.

## అమరుల ఆశయ సాధన కోసం పాటుపడాలి

*బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త*



కార్మిక ఉద్యమ నాయకుడు తిరందాసు గోపి 7వ వర్ధంతి వేడుకలను బ్రాహ్మణపల్లి చౌరస్తా వద్ద బుధవారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా మాట్లాడుతూ గోపి మచ్చలేని ఉద్యమ నాయకుడని, పేద ప్రజలకు అను నిత్యం అండగా ఉంటూ పోరాటాలు చేశారని, ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, కందాడి దేవేందర్ రెడ్డి, బండారు శ్రీరాములు, లౌడియా రాజు, మంద కిరణ్, కట్ట శేఖర్,అడపల్లి జంగయ్య, పొన్నాల మహేష్, పొన్నాల శంకర్, అల్లిక శ్రీను, సయ్యద్ జలీల్, చక్రిరాల నాగరాజు తదితరులున్నారు.

## దేశంలోనే మొట్టమొదటి సారిగా విద్యార్థులకు ఈ-వైద్య సేవలు

**: వికాస్ బాటియా**



**బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త** దేశ చరిచత్రలోనే మొట్టమొదటి సారిగా విద్యార్థులకు ఈ-వైద్య సేవలు అందుబాటులోకి తేవడం గర్వంగా ఉందని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా తెలిపారు. బీబీనగర్‌లోని వలిగొండ, అవుషాపుర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, బాలికల కళాశాలకు చెందిన విద్యార్థులకు ఈ-వైద్య సేవలను వికాస్ బాటియా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థల్లోని విద్యార్థులకు ఈ -సంజీవిని యొక్క ఆరోగ్య సంరక్షణ, ప్రాముఖ్యతను ప్రోత్సహించే దిశగా అడుగులు వేయడం, టెలి మెడిసిన్ ప్లాంట్ ఫారం యొక్క గణనీయమైన విస్తరణకు దోహపదుడుతుందన్నారు. ఎయిమ్స్ బృందం దూర దృష్టితో కూడిన ఈ-వైద్య సేవలు అందించడం సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

## బిసిలకు సగం సీట్లు ఇవ్వాల్సిందే

**: బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్**

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 20 ప్రభాతవార్త*

ప్రస్తుతం జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బిసిలకు సగం లోక్‌సభ స్థానాలకు బిసి అభ్యర్థులకు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సంస్థాన్‌నారాయణపురంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ సామాజిక న్యాయం, రాజకీయ సమానత్వం పాటిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో బిసలకు సగం పార్లమెంట్ స్థానాలు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ సామాజిక న్యాయం తుంగలోకి తొక్కినందుకే బిసిలు బిఆర్ఎస్‌కు గత అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ద చెప్పారని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైతం సామాజిక న్యాయం పాటింకపోతే బిఆర్ఎస్‌కు పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. వారసత్వ, కుటుంబ, అగ్రకుల రాజకీయాలు మానుకోవాలని, జెండా మోసి జిందాబాద్ కొట్టిన నిజమైన కార్యకర్తలకు బిసిలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి రెండు, మూడు శాతం లేని వాళ్లు ఓట్లు వేస్తేనే అధికారంలోకి రాలేదని, సబ్బండ కులాలు ఓట్లు వేస్తేనే గెలిచి అధికారంలోకి వచ్చారన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. భువనగిరిలో 60 శాతం ఉన్న బిసిలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలన్నారు. తెలంగాణలో 8 స్థానాలకు బిసి అభ్యర్థులను ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో బిసి సంఘం నాయకులు సుర్వి యాదయ్య, వీరమల్ల కార్తీక్, గణం నర్సింహా, వరికుప్పల మధు, లక్ష్మణ్, శ్రీరాముల నర్సింహా, కొల్లూరు నవీన్, చరక సత్తమ్మ, గురుజ నరసింహా, శ్రీకాంత్, భరత్, శోభన్ తదితరులున్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహాయం : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త*



ఉద్యోగులకు బదిలీలు సహాజమని, ప్రజలకు నిత్యం సేవ చేసి ప్రజా ఆదరణ పొంది నేడు హౌసింగ్ ఎఇగా పదోన్నతిపై బదిలీ కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహించి నేడు పదోన్నతిపై వెళ్లిన వెంకటేశ్వర్లును మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. నూతన మున్సిపాలిటీగా ఏర్పడిన నాటి నుంచి నిత్యం ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని ప్రజా ఆదరణ పొందడం ఆయన ప్రజలకు అందించిన సేవలకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

*చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు బుధవారం ఆలయ ఆవరణలో లెక్కించారు. గత 43 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.4,26,275లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్.మోహన్‌బాబు తెలిపారు. హుండీ లెక్కింపు సహాయ కమిషనర్ కె.మహేందర్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహించామని ఆయన తెలిపారు. హుండీ ఆదాయంతో ఆలయాన్ని మరింత అభివృద్ది చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

*గుర్రంపోడ్, మార్చి 20, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలం అమలూరులో ఘటన విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం గుర్రంపోడ్ మండల అమలూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వంగూరి నర్సింహ్మా (52) ఇంట్లో నీటి మోటార్ నడవకపోవడంతో చెక్ చేస్తుండగా కరెంట్ షాక్‌కి గురయ్యాడు. దీంతో గమనించిన కటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూతురి వివాహం అవ్వగా, కొడుకు చదువుకుంటున్నాడు.

## అతి వేగానికి ఒక నిండు ప్రాణం బలి

*గుర్రంపోడ్, మార్చి 20, ప్రభాతవార్త:*



మంగళవారం రోజు రాత్రి 8.20 గంటల సమయంలో దాసరి దేవేందర్ తండ్రి సైదులు, వయస్సు 23 సంవత్సరాలు, వృత్తి ఆటో డ్రైవర్ నివాసం చామలపల్లి గ్రామము చండూరు మండలం అను అతను గుర్రంపోడ్‌కి ఆటో కిరాయికి వచ్చి తిరిగి తన గ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో ములకలపల్లి గ్రామ శివారు చేరుకొనే సరికి స్విఫ్ట్ కారు నెంబర్ టి/ఆర్ టిఎస్07సివైటిఆర్9930 గల దానిని నాంపల్లి వైపు నుండి గుర్రంపోడ్‌కి అతివేగంగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి ఎదురుగా వస్తున్న ఆటో నెంబర్ టిఎస్ 27టి2302ని ముందు నుండి ఢికొనగా ఆటో రోడ్డు అవుతల ఉన్న చెట్లలో పడడంతో ఆటోని నడుపుతున్న దేవేందర్ తలకి, ఇతర శరీర భాగాలకు తీవ్రమైన గాయాలు తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. ఇట్టి సంఘటనపై మృతుడి భార్య దాసరి గౌతమి ఫిర్యాదు మేరకు గుర్రంపోడ్ ఎస్ఐ బి.శివ ప్రసాద్ కేసు నమోదు చేసినారు.

## గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం

*బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మహిళా మృత దేహం గుర్తించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు. 227/3-5/ మైలు రాయి వద్ద ఎగువన గుర్తు తెలియని రైలు క్రింద పడి సుమారు 40 ఏళ్ల వయస్సు గల మహిళా మృతి చెందినట్లు తెలిపారు. ఆమె ఒంటిపై తెలుపు రంగు చీర పూలు కలిగి పసుపు పచ్చ జాకెట్ కలదని, మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## గోపి ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి

*చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త*



అమరుల ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డిలు అన్నారు. కార్మిక సంఘ నాయకులు, సిపిఎం సీనియర్ నాయకులు తిరందాసు గోపి ఏడో వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలను ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, ఎండి.పాషా, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, తడక మోహన్, గుణమోని రాములు, నెలికంటి నర్సింహా, బోయ యాదయ్య, తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలి

*నడిగూడెం, మార్చి20, (ప్రభాతవార్త :*

తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి పైర్లు ఎండిపోయి రైతులు నష్టపోయినందున జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా ఏనుగులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఈ యాసంగిలో రైతులు వర్షాలు లేక వాతావరణంలో మార్పు కారణంగా వరి పైర్లు ఎండిపోయి దిగుబడి తగ్గిందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లు, బావుల కింద వరి సాగు చేసిన రైతులు కూడా నష్టపోయారని అన్నారు. ఎడమ కాలువ కింద సాగు చేసిన వరి పైర్లు పూర్తిగా ఎండిపోయి రైతులు అప్పులపాలు అయ్యారని అన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి రూ.10వేలు పరిహారం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వైభవంగా ఏకాదశి మహాయజ్ఞం

*కట్టంగూర్,మార్చి 20, ప్రభాతవార్త*



లోక సుభిక్షం కోసం జిల్లాలోనే ఏకైక శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండలకేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమం బుధవారం వేద మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. సర్వేపాం ఏకాదశి వర్షదినోత్సవం పురస్కరించుకొని తొలుత శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఉత్సవ విగ్రహాలు, కనకదుర్గమ్మ అమ్మవారు, శివలింగాలకు పంచామృత అభిషేకాలు చేశారు. అనంతరం వేద పండితుడు రోహిత్ శర్మ ఆధ్వర్యంలో యాగక్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల మనమ్మ, కొత్త శోభ, కడవేరు కృష్ణవేణి,గుండు రూప, మూడుదుడ్ల ఆండాలు, ఇల్లందుల సంధ్య, భవిరిశెట్టి ప్రవళిక, కాపుగంటి రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



## విషజ్వరాలపై వైద్యశిబిరాలు

*డిండి,మార్చి 20,ప్రభాతవార్త*





డిండి మండలంలోని కల్యాతండా, బొగ్గులదోన తదితర గ్రామాల్లో విజృంభిస్తున్న విషజ్వరాలపై స్పందించి 2 రోజుల పాటు నిరంతరంగా వైద్య శిబిరం నిర్వహించారు డిండి మండల వైద్యసిబ్బంది. ఈమేరకు ల్యాబ్ పరీక్షలు నిర్వహించి, బుధవారం సర్వే నిర్వహించి రోగులకు 2 టైఫాయిడ్ పాజిటివ్ కేసులను గుర్తించారు.రోగులు బాగానే ఉన్నారని, లక్షణాలు తగ్గుముఖం పడతాయని వారికి భరోసా ఇచ్చారు. డిండి పిహెచ్‌సిలో వారికి అందుబాటులో ఉంటుంది. వైద్యాధికారి డాక్టర్ శైలి, సూపర్‌వైజర్లు, శ్రీనివాస్ చారి, విజయలక్ష్మి, ఏఎన్ హవిలాజోయ్, ఆశా జరీనా, మోతీ, సైదమ్మ సర్వే చేశారు.

## శిశు సంక్షేమ పోషణ పక్షోత్సవాలు

*కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:*



మండలంలోని యూసుఫ్ నగర్, అయిలాపూర్, తిమ్మయ్య పల్లె, కిషన్‌రావుపల్లె గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాలల్లో మహిళా భివృద్ధి శిశు సంక్షేమ పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రాలల్లో చిరుధాన్యాలపై, రక్తహీనత,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై,పిల్లలకు చేతుల శుభ్రతపై ఐసిడిఎస్ సూపర్ వైజర్ షైనిమాథ్యు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు సుజాత,మంజుల, పద్మావతి,రాజమణి, భాగ్యలక్ష్మి,సుజాత, ఎఎస్ఎంలు, ఆశాకార్యకర్తలు,

## ఎస్.ఐని కలిసిన నాయకులు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



కోరుట్ల పోలిసు స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్.ఐ శ్వేతను కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి బుధవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో జోగిన్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్‌కుమార్, ఇంద్రాల హరీష్ పాల్గొన్నారు.

## భారత్ బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం

*కోరుట్ల, ప్రభాతవార్త*



ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ రైస్ పథకంలో భాగంగా పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో గల భారత్ రైస్ విక్రయ కేంద్రం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ భారత్‌రైస్ పథకంతో పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన బియ్యం అతి తక్కువ ధరలకే లభిస్తుందని, ప్రతి ఒక్క కుటుంబం మూడు పూటలా భోజనం చేయవచ్చన్నారు. ఈ పథకంలో భారత్ రైస్ కొనుగోలు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్, సీనియర్ నాయకులు బెజ్జారపు చందు, జక్కుల ప్రవీణ్, గండె నవీన్, బీజేవైయం అధ్యక్షులు కలాల సాయిచందు, రంజిత్‌రావు, గుండేటి సంజీవ్,సాయి పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

*కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త*

పదో తరగతి పరీక్షల కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదవేని సునీల్ అన్నారు. పదోతరగతి పరీక్షల కేంద్రాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు కేంద్రాలలో తాగునీరు సదుపాయం కల్పించాలని, గదులలో పరిశుభ్రత పాటించాలని కోరారు. విద్యార్థులు పరీక్ష సమయాలు దృష్టిలో పెట్టుకొని ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకో వాలని, విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా నిశ్చింతగా వ్రాయాలని సూచించారు.

# కోదాడ వార్త



## బాలికలకు డిక్షనరీల పంపిణీ

*నడిగూడెం, మార్చి20, ప్రభాతవార్త :*



స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం బాలికలకు ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ తెలుగు డిక్షనరీలను పంపిణీ చేశారు. గురుకుల విద్యాలయాల సంస్థ డిక్షనరీలను సరఫరా చేయడంతో ప్రిన్సిపల్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. డిక్షనరీలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఆంగ్ల భాషలో పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రేణుక, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవి కృష్ణ, లైబ్రరీయన్ సీ.హెచ్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

*నడిగూడెం, మార్చి20, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.వెంకటరెడ్డి అన్నారు. నడిగూడెంలో బుధవారం జరిగిన మండల స్థాయి కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అభివృద్ధి పనులకు ఎన్నో నిధులు మంజూరు చేయించి అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రజలకు తెలియపరిచి అర్హులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భోజన పథక బిల్లులు మంజూరు చేయాలి

*నడిగూడెం, మార్చి20, ప్రభాతవార్త :*

బకాయి పడిన మధ్యాహ్న భోజన పథక బిల్లులు మంజూరు చేయాలని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ఏజెన్సీలకు భోజన పథక నిర్వహణ భాగంగా పరిమణించిందని అన్నారు. నిత్యావసర వస్తువుల దరలు, కూర గాయలు, ధరలు విపరీతంగా పెరగడంతో పథక నిర్వహణ ఇబ్బందిగా మారిందన్నారు. నెలవారీగా బిల్లులు రాకపోవడంతో ఏజెన్సీలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. వెంటనే బకాయి పడ్డ భోజన పథక బిల్లులు మంజూరు చేసి ఏజెన్సీలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి





పద్మశ్రీ, మధురకవి డాక్టర్ కూరేళ్ళ విఠలాచార్య

**చిట్యాల రూరల్, మార్చి 20,ప్రభాతవార్త:**
గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు పూర్తి తరహాలో సద్వినియోగం చేసుకోవాలని, పద్మశ్రీ, మధురకవి డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారం రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో రెండు లక్షల పుస్తకాలతో కూరెళ్ళ విఠలాచార్య స్థాపించిన ఆచార్య కూరెళ్ళ గ్రాంథాలయాన్ని ఉపాధ్యాయులతో కలిసి సందర్శించారు. గ్రంథాలయంలోని పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమకు నచ్చిన పుస్తకాలను తీసుకొని చదువుకున్నారు. కూరెళ్ళ గ్రంథాలయాన్ని సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని, గ్రంథాలయాల విశిష్టతను తెలుసుకున్నామన్నారు. విఠలాచార్య కొద్దిసేపు సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విఠలాచార్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పుస్తకాలు సేకరించడం అలవాటు చేసుకోవాలన్నార. విద్యార్థులు సమయం ఉన్నప్పుడల్లా గ్రంథాలయాలకు విచ్చేసి పుస్తక పఠనం చేయాలని సూచించారు. గ్రంథాలయాలో అన్ని విధాలైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని చదవి జ్ఞాన సముపార్జన చేసుకోవాలన్నారు. అదేవిధంగాపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొందకింది అంజిరెడ్డి మాట్లాడుతూ సమాజానికి విజ్ఞానాన్ని అందించడానికి సొంత ఇంటినే గ్రంథాలయంగా మార్చి, రెండు లక్షలకు పైగా పుస్తకాలతో గ్రంథాలయాన్ని తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. సాహిత్యాభివృద్ధికి విఠలాచార్య చేస్తున్న కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఇటీవల పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విఠలాచార్యకు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులను, విఠలాచార్య శాలువాలతో సత్కరించి జ్ఞాపికతో పాటు, పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, జి. రాంరెడ్డి, అండాలు, కె. వెంకట్‌రావు, కె. శ్రీనివాస్, సంధ్య, జి. అంజయ్య, రేణుక, రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన

**చిట్యాల రూరల్, మార్చి 20,ప్రభాతవార్త:**
చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, వనిపాకల గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసిసిఈ, టిఎల్ఎం, పోషకాహారం, చిరు ధాన్యాల అవశ్యకతను వివరిస్తూ అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. 3 నుండి ఐదేళ్ళ వయస్సు చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్వాడీల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని తెలిపారు. పోషకాహార లోపం లేకుండా ప్రభుత్వం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ జయలక్ష్మి, ఏఎన్ఎం సరస్వతి, హెచ్ఎం శోభారాణి, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, లింగమ్మ, హేమలత, మేడి జానకమ్మ, ఆశాకార్యకర్తలు మున్నీసా, సంతోష, సునీత, ఆయా మేడి పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు

**నార్కట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త**
గర్భిణలకు, బాలింతలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలుండే ఆహారపదార్థాలు మన ఇంట్లోనే తయారు చేసుకోవచ్చని, చిరుధాన్యాలు, ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతగా మేలు చేస్తాయో అంగన్‌వాడీ టీచర్లు వివరించారు. బుధవారం మండలంలోని అక్కెనపల్లి సెక్టార్ పరిధిలోని ఎ.పి.లింగోటం గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారు లకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించి, ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్‌వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారం, బాలామృతంతో మెదలు పెట్టాలని వివరించారు.కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఎస్.యాదమ్మ, కె.కళ్యాణి , రాధాకుమారి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## బూత్ లెవెల్ కమిటీల ఏర్పాటు


**నార్కట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త**



రానున్న పార్లమెంటు ఎన్నికల నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు క్షేత్రస్థాయినుండి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను, హామీలను ప్రజలకు చేర్చాలని పార్టీ నేతలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి.బుధవారం మండల కేంద్రంలో బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేసి మాట్లాడారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బడుగుల లింగయ్య యాదవ్

**కేతేపల్లి, మార్చి 20, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం ఉప్పల పహాడ్ గ్రామానికి చెందిన ఏర్పుల ఎల్లయ్య కుమారుని వివాహ మహోత్సవమునకు రాజ్యసభ సభ్యులు సూర్యాపేట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు కేతేపల్లి మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్‌యాదవ్, మట్టపల్లి లింగయ్య, నవీన్, ఊర యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.




## ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

**నార్కట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త**



చిన్ననారాయణపురంలో గుట్టపై వెలసిఉన్న స్వయంభువు శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని మునుగోడు మండల యాదవ సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సనియర్ నాయకులు సాగర్ల లింగస్వామి యాదవ్ లక్ష్మమ్మలు తెలిపారు. బుధవారం వారి పెళ్ళిరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు వారికి శాలువాలతో సత్కరించారు, అర్చకులు ఆశీస్సులను అందజేశారు.

## ఎలక్షన్ కోడ్ సందర్భంగా వాహనాల తనిఖీలు

### ఆధారాలు లేని డబ్బు మద్యం సీజ్

**నార్కట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త**



పార్లమెంటు సాధారణ ఎన్నికల నేపథ్యంలో అమలులో ఉన్న ఎన్నికల నియమావళిని అనుసరించి నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి మరియు పోలీసు సిబ్బంది మండలంలో నిర్వహించిన వాహనాల తనిఖీలలో సరైన ఆధారాలు లేకుండా దాదాపు రూ.5,12,000/- స్వాధీనం చేసుకున్నారు.అదే విధంగా పక్కా సమాచారం మేరకు అక్రమంగ ఆనడుపుతున్న బెల్టు షాపులపై దాడి చేసి 11.700 లీటర్లు రూ.2925/- విలువ గల మద్యంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఎవరూ కూడా ఎన్నికల నియమాలను ఉల్లంఘించరాదని, సరైన ఆధారాలు లేకుండా రూ.50,000/-లకు మించి తమతో ఉంచరాదని ఆయన సూచించారు.

## అందరికీ అందుబాటులో

**నార్కట్‌పల్లి, మార్చి 20 ప్రభాతవార్త**



రాష్ట్రానికి మంత్రి అయినా తన వాళ్ళకు ఎల్లవేళళా అండగా ఉంటారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.బుధవారం మండలంలోని వివేరా హోటల్‌లో స్థానిక నాయకులతో కలిసి స్థానిక సమస్యలు, రాజకీయాలను గురించి చర్చించారు.తమ ప్రియతమ నాయకుడిని కలుసుకోవడం తమలో ఎప్పుడూ నూతన ఉత్సాహాన్ని కలిగిస్తుందని నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# అంగన్వాడీల్లో ఘనంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం

*చింతపల్లి,20మార్చి,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం సాయిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో, వింజమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. కిశోర బాలికలు రక్తహీనత బారిన పడకుండా వారానికి ఒకసారి ఐరన్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు భోజనంలో సమతులాహారం పప్పుధాన్యాలు, ఆకు కూరలు, చిరుధాన్యాలు, పండ్లు, పాలు, మాంసం మొదలైనవి తీసు కోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తదితర విషయాలపై వివరించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తగ్గించడానికి తీసుకోవాల్సి న ఆహారం, సమతుల ఆహారం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం తయారు చేసినవారికి బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బాలకిష్టమ్మ, అమృతమ్మ, పుష్పలత, ప్రమీల, కరుణ, రత్నప్రభ, కృష్ణవేణి, ఆయాలు మల్లమ్మ, అనూష, సుగుణమ్మ, ముత్యాలు, ఏఎన్ఎం సునీత, ఆశావర్కర్ లావణ్య, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులను విస్మరించింది

*నల్లగొండ అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త:-*

రాష్ట్ర ఉద్యమంలో తమ కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరిచిన కళాకారులను గత ప్రభుత్వం విస్మరించిందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర శ్రీను, నల్లగొండ జిల్లా అద్యక్షులు పందిరి సైదులు విమర్శించారు. బుధవారం కళాకారుల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతోమంది కాళాకారులు ప్రజలను చైతన్యవంతం చేసేందుకు తమ కళలకు గళాలకు పదును పెట్టారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 550 ఉద్యోగాల అవకాశాలు కల్పించి అందులో కూడా అసలైనటువంటి ఉద్యమ కళాకారులను నియమించకుండా అవకతవకలకు పాల్పడి నిజమైన ఉద్యమ కళాకారులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. ఉద్యమంలో క్రియాశీలంకంగా పనిచేసినటువంటి ఉద్యమ కళాకారులు నేడు రోజువారి కూలీలుగా మారారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఆయువుపట్టుగా మారినటువంటి తెలంగాణ ఉద్యమ కళాకారులను ఆదుకోవడంలో గల ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగినటువంటి ప్రతి ఉద్యమ కళాకారునికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి అని వయసు మీద పడిన వృద్ధ కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని అన్నారు. అలాగే ప్రతి కళాకారుడికి ప్రభుత్వ గుర్తింపు కార్డును ఇచ్చి హెల్త్ కార్డులని మంజూరు చేయాలని అన్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు ఇచ్చే 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని అరెస్టు కేసులతో సంభందం లేకండా ఉద్యమ కళాకారులకు కూడా ఇవ్వాలని మరియు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి అని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అద్యక్షురాలు దొరపల్లి లత, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు అంజి, జిల్లా ఉపాద్యక్షులు కోడి భీం ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రబీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

### –సీపీఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి

**నల్లగొండ అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త:-** రబీలో తక్షణమే వరి పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే బోర్ల కింద సాగుచేసిన వరి ధాన్యం కటింగ్ చేస్తున్నారని చెప్పారు. సగం వరి పంట వర్షాలు రాక ఎండి పోయినా నేటికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించపోవడంతో రైతులు మధ్య దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి న పరిస్థితి వస్తుందని చెప్పారు. యాసంగిలో సగ భాగం పంట ఎండి పోయినట్లు చెప్పారు. కొద్దిగా మిగిలిన కటింగ్ చేసిన ధాన్యాన్ని నిలువ చేయడానికి రైతుల వద్ద గోదాములు లేవన్నారు. ప్రభుత్వ తక్షణమే అన్ని గ్రామల్లో ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరల భ్యానర్లును పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కూడా ఈరబిలోనే ఇవ్వాలన్నారు. మద్దతులకు కొనుగోలు



ధరలకు చేయని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. తక్షణమే జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీలతో, రైతు సంఘాలతో, మిల్లర్లతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## గర్భిణీలు మరియు బాలింతల పోషణ పక్షం కార్యక్రమం

**గుర్రంపోడ్, మార్చి 20, ప్రభాతవార్త:** పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి ప్రాజెక్టు పాల్వాయి సెక్టార్‌లో పోషణపక్షం కార్య క్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుర్రంపోడ్ ఎంపిడివో మంజుల హాజరై గర్భిణీలు, తల్లులు చిరు ధాన్యాలను ఆహార పదార్థాలుగా తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక పదార్థా లతో పాటు చిన్నారులకు ప్రీ స్కూల్ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుకూరలు, గుడ్లు, బాలామృతం, చిరు ధాన్యాలు, ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. పౌష్టిక ఆహార పదర్థాలు తీసుకుంటామని అంగన్వాడీ టీచర్‌లతో పాటు గర్భిణీలు, తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రమీల, స్కూల్ హెడ్‌మాస్టర్ ముదస్సిర్ ఏఎన్ఎం విమల, పంచాయతీ కార్యదర్శి స్వీటి, పాల్వాయి సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షునిగా సదానందం గౌడ్

*బీబీనగర్, మార్చి 20 ప్రభాతవార్త*




యాదాద్రి భువనగిరి జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షునిగా బీబీనగర్ మంలం కొండమడుగు గ్రామానికి చెందిన భువనగిరి సదానందం గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నియామక పత్రాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా పదవి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో బిజెవైఎం, బిజెపిల బలోపేతం కోసం నిరంతరం పాటుపడతానన్నారు. తన నియామకంకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, మండల ధ్యక్షులు వింజమూరి ప్రభాకర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




## చండూరు పట్టణ బిజెపి అధ్యక్షునిగా పందుల సత్యం గౌడ్

*చండూరు,20మార్చి,ప్రభాతవార్త:*




చండూరు పట్టణ బిజెపి పార్టీ నూతన అధ్యక్షునిగా చండూరు పట్టణానికి చెందిన పందుల సత్యం గౌడ్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి బుధవారం సత్యంగౌడ్‌కు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి సహకరిస్తూ, గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డికి, భువనగిరి ఎంపి అభ్యర్థి బూర నర్స య్యగౌడ్‌కి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డికి సత్యంగౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదేవిదంగా కార్యక్రమానికి హాజరైన మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, కాసాల జనార్ధన్‌రెడ్డి, కోమటి వీరేశం, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, దర్శనం వేణు, బోడ ఆంజనేయులు, తడకమల్ల శ్రీధర్, చండూరు పట్టణ సీనియర్ నాయకులకు, రాష్ట్ర నాయకులకు, పట్టణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమం

*చండూరు,20మార్చి,ప్రభాతవార్త:*




ఐసిడిఎస్ చండూరు మండల పరిధిలోని లకినేనిగూడెం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమానికి సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, బాలికలు, చిన్నపిల్లలు పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలు ,ఆకు కూరలు, పండ్లు, గుడ్లు ఆహారంలో తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేసవికాలం కనుక నీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి. సునీత, ఎస్‌కె సోనియా, తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ విద్యాలయంలో ప్రపంచ పిచ్చుక లా దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 20 ప్రభాతవార్త** చౌటుప్పల్‌లోని ట్రినిటీ విద్యా సంస్థల్లో బుధవారం పిచ్చుక(స్పారో)లా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు పిచ్చుకపై



అవగాహన కల్పించారు. ఏ విధమైన ఆహారం, నీరు అందించాలో పాఠశాల ప్రిన్సి పల్, డైరెక్టర్ ఉజ్జిని మంజుల వివరించారు. పక్షులకు వేసవిలో చిన్న చిన్న పాత్రల్లో నీరు పోసి ఉంచాలని, ప్రతి రోజు వాటి సంతతి నశించకుండా పెంచాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ కెవిబి. కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎంపిపి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామానికి చెందిన ఎడ్ల వెంకట రెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం మృతుని కుటుంబాన్ని ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుమారులైన శివొత్తమ రెడ్డి కృష్ణారెడ్డి లను ఓదార్చి మనోధైర్యంగా ఉండమని చెప్పి రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పున్నం బుచ్చి రాజిరెడ్డి, ఎక్కటి మధుసూదన్ రెడ్డి, పున్నం వెంకటేశ్వర్ రెడ్డి, తేడ్ల బాబు, సరిగొమ్ముల స్వామి, బుషావేణి మల్లయ్య, ఐరెడ్డి రాజు, బూర్గుల ఐలు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్లకు, ఓనర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్లతో కమలాపూర్ సిఐ హరికృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ట్రాక్టర్ కు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని సిఐ సూచించారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని ట్రాక్టర్ డ్రైవర్లకు, ఓనర్లకు సిఐ తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ, పోలీస్ సిబ్బంది, మండలంలోని 50 మంది ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

## ఈటలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లీడర్లు



**కమలాపూర్, ప్రభాత వార్త:** మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ 60వ జన్మదినం సందర్భంగా శామీర్‌పేట్ లోని ఈటల నివాసంలో బిజెపి కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, మండల ఎస్‌సి మోర్చా అధ్యక్షులు ఇనుగాల రత్నాకర్, శక్తి కేంద్ర ఇంచార్జీ బూర కరుణాకర్ పోలింగ్ బూత్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి రెడ్డి, జక్కుల రమేష్, దేశిని రజనీకాంత్, కురిమిళ్ళ సంతోష్, ప్రశాంత్, నాగ్ ఈటల రాజేందర్ ను కలిసి వారిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండలం బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలు ఎంజీఎం కు తరలింపు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలంలోని భీంపల్లి గ్రామ శివారులోని 16వ నెంబర్ క్యాబిన్ దగ్గరలో బుధవారం సాయంత్రం కాజీపేట్ వైపు నుండి జమ్మికుంట వైపు వెళ్ళే మార్గంలో గుర్తు తెలియని రైలు నుండి 25 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి ప్రమాదవశాత్తు కిందపడడంతో తలకి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితుడిని కమలాపూర్ 108 సిబ్బంది ఈఎంటి ఉపేందర్, పైలట్ కేదారి ప్రథమ చికిత్స అందించి వరంగల్ ఎంజీఎం హస్పటల్‌కి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని కాపాడిన ఓడితల ప్రణవ్..



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ మండలం తమ్మునపల్లి గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిరువ్యాపారి దక్షణమూర్తిని అటుగా వెళ్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ తన కారును ఆపుకుని, గాయపడిన దక్షణమూర్తిని తన కారులో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి వెళ్లి దగ్గర ఉండి వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందింపజేసారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా కొంత సొమ్మును అందించి, మానవత్వాన్ని చాటుకున్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామి హుండీ ఆదాయం రూ. 4లక్షల 4వేల 4వందల 34 రూపాయలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లెక్కింపును ఇల్లందకుంట శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయంలో బుధవారం చేపట్టగా 13 హుండీల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ. రూ. 4లక్షల 4వేల 4వందల 34 రూపాయలు సమకూరింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు పి. సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీరామ సేవా సమితి వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణధికారి కందుల సుధాకర్, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో బుధవారం మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మారముల్ల కొమురయ్య, దొమ్మటి రాజమల్లు, మహేందర్, నామని విజేందర్, ఎట్టపు మహేష్, పోషాలు, పల్లెవెన కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## భూ లక్ష్మి - మహా లక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రణవ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం గుంటూర్ పల్లి (దేశరాజ్‌పల్లి) గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, భూలక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ఈ భూ లక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రణవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహాల ఖర్చుల నిమిత్తం 25వేల రూపాయల విరాళం అందజేశారు. గుంటూరుపల్లి, పిట్టల పల్లి గ్రామాలకు చెందిన గ్రామస్థులు వొడితల ప్రణవ్ కు గ్రామాల సమస్యలను విన్నవించుకున్నారు. తమ గ్రామాలకు వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తారు రోడ్డు, బ్రిడ్జీ, బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ప్రణవ్‌ను కోరారు. గ్రామస్థుల సమస్యలు విన్న ప్రణవ్ స్పందించి పార్లమెంట్ ఎన్నికల తర్వాత మీ గ్రామాలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. భూ లక్ష్మి - మహాలక్ష్మి, బొడ్రాయి పూజా కార్యక్రమంలో గుంటూరుపల్లి గ్రామస్థులు సురేష్, శ్రీను, అరవింద్, సుబ్బారావు, సుధాకర్ తో పాటు కమలాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు చరణ్ పటేల్, తౌటం రవీందర్, దేశిని ఐలయ్య, వంశీ, తిరుపతి గౌడ్, మాట్ల రవీందర్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా నవగ్రహ, నాగదేవత పదవ వార్షికోత్సవ వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ రామకృష్ణ పరమహంస దేవాలయం నందు నవగ్రహ విగ్రహ, నాగదేవత ప్రతిష్టాపన పదవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గూడూరు గ్రామంలోని శ్రీ రామకృష్ణ పరమహంస దేవాలయం నందు గత పది సంవత్సరాల క్రితం నవగ్రహ, నాగదేవత, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టారు. కాగా బుధవారం నవగ్రహ, నాగదేవత పదవ వార్షికోత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. గణపతి పూజ, పుణ్యా:హచనం, దీక్షాధారణ, అంకురారోహణం, యోగశాల ప్రవేశం, నవగ్రహ వాస్తు, యోగిని, క్షేత్రపాలక సర్వతోభద్ర మండపారాధనలు, మూల మంత్ర హోమాలు, జలాధివాసం హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవతా మూర్తుల ఆశీస్సులు పొందారు. అనంతరం దేవాలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురువులు భక్తరాజ వీరస్వామి, శిష్యులు మార్కండేయ స్వామి, లక్ష్మీదేవి, రామదాసు, కృష్ణదాసు, శివదాసు, నరేందర్, దాసు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సన్మానం

**కథలాపూర్, ప్రభాతవార్త** రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమైక్య చైర్మెన్ మెట్టు సాయికుమార్ నియమించినందుకు గానూ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిషర్‌మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోపరపు రజనీకాంత్, ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి కల్లెడ గంగాధర్, ధర్మపురి నియోజకవర్గ వెలగటూరు మండల అధ్యక్షుడు గుమ్ముల వెంకటేష్, జగిత్యాల నియోజకవర్గ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కార్యదర్శిరాజేష్‌లు పాల్గొన్నారు.




# రాజకీయాలను మాని రైతులను అదుకోండి






-ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందించాలి

-మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త :** మంత్రులు, అధికారపార్టీ నాయకులు రాజకీయాలు మాని రైతులను అదుకోవాలని మాజీ మంత్రి గుంటకడ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన మల్లేబోయిన సైదులు, కాకాని లింగయ్యల ఎండిపోయి వరి పొలాలను ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు,కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో వసూళ్ల ప్రభుత్వం కొనసాగుతుదని, జిల్లా మంత్రులు కోట్ల రూపాయలు మిల్లర్ల నుంచి వసూలు చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రస్తుత యాసంగి సీజనల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ఎడమకాల్వ అయకట్టు పరిధిలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లు సైతం ఎండిపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో రైతులు పంటలు కాపాడుకొనే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి క్వింటా రూ.500 బోనస్ ఇచ్చి రైతులను అదుకోవడంతో పాటు జిల్లాస్థాయిలో సమీక్షాలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలన్నారు. వంద రోజులు రాజకీయాలు మాట్లాడుతున్న జిల్లా మంత్రి రాజకీయాలు మాని పారదర్శకంగా ప్రభుత్వమే ధాన్యం సేకరణ చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సూర్యాపేట జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా చెరువులు కుంటలు నింపాలని, సాగర్ ఎడమకాలువ అయకట్టు పరిధిలో వాటిని నింపేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికార బలంతో మిల్లర్లను, కాంట్రాక్టర్లను బెదిరించకుండా రైతులను అదుకునేందుకు ప్రభుత్వపరంగా ఎలాంటి చర్యలు చేపడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యల వివరాలు తెలియజేయాలని, లేకుంటే ప్రజలు రైతులు తిరగబడే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. అయన వెంట జిల్లా రైతుబంధుసమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చౌగాని బిక్షగౌడ్, ఎంపిటిసి తలకొప్పుల సైదులు, నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, రమణ, ఎండి షోయబ్, దుండిగాల శ్రీనివాస్, ఎర్రయ్యయాదవ్,సాయన్న, జానపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్





**హాలియా, ప్రభాతవార్త. మార్చి 20 :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన యువకులకు పిలుపునిచ్చారు. బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన హాలియా మున్సిపాలిటీలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్ట్‌లో పేరు ఎక్కడ ఎందో మందే చూసుకోవాలని అదే విధంగా పోలింగ్ కేంద్రం కూడా ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. డీఅర్‌సీ సెంటర్లలో ఉన్న మౌలిక సదుపాంయలను, సీసీ కెమరాల పనితీరు ఎలక్ట్రిసిటీ, స్ట్రాంగ్ రూం భద్రతతను వారు పరిశీలించారు. గతంలో కూడా ఇక్కడే డీఅర్‌సీసీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు కాబట్టి అదే విధంగా అధికారులు గతంలో మాదిరిగానే బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు. అనంతరం నాగార్జునసాగర్– నల్లగొండ మార్గమధ్యంలో పులిమామిడి స్టేజీ వద్ద ఎస్ఎస్‌టీ, పోలీస్ చెక్‌పోస్ట్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. వారి వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అర్‌డీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ జయశ్రీ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ మున్సిపాలిటాగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే సామేలు

**తిరుమలగిరి, మార్చి 20, ప్రభాతవార్త :** తిరుమలగిరి మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. బుధవారం తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వారు మద్దతు తెలిపారని తెలిపారు. అందుకనే చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉంటే బాగుంటుందని ఈ అవిశ్వాసం పెట్టాలని ఆయన అన్నారు గత నెలలో అవిశ్వాసంపై జరపాలని ఆయన చెప్పారు. ఈ విజయం తిరుమలగిరి ప్రజల విజయమని ఈ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లాలోనే మోడల్ మున్సిపాలిటీగా తిరుమల చేస్తామన్నారు. ఇక నుండి ఏ పార్టీ నుండి అయినా మా కాంగ్రెస్ పార్టీలో చేరవచ్చునని మా తలుపులు తెలరిచి ఉంటాయని అక్కడ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడ మేము ప్రతి ఒక్కరిని మా పార్టీలో చేర్చుకున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు వై.నరేష్ సుంకరి జనార్థన్ టౌన్ ప్రెసిడెంట్ పేరాల వీరేష్ జమిలాల్ కౌన్సిలర్ భక్తుల శ్రీను, హనుమంతు జితేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్ రాష్ట్ర చెక్‌పోస్ట్ వాహన తనిఖీల్లో భారిగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు : జిల్లా ఎస్‌పి చందనా దీప్తి



**నాగార్జునసాగర్, మార్చి 20, ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ అంతర్‌రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో సిఐ నాగార్జునసాగర్ బీసన్న, ఎస్ఐ సంపత్, హెచ్‌సి వెంకటేశ్వర్లు, హెచ్.జి దౌలాలు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా బుధవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఒంగోలు మర్కాపూర్ నుంచి హైద్రాబాద్ నార్సింగ్ వైపు వెళ్ళే ఏపి 02ఎక్స్ 8272 నెంబర్ గల వ్యాన్‌ను తనిఖీ చేయగా అందులో ఎటువంటి ఆధారాలు లేని 1450 కిలోల జిలెటిన్ స్టిక్స్, 3000 మీటర్ల పొడవు గల సేఫ్టీ ఫీజ్ మరియు వాహనానికి లైసెన్స్ లేకుండా తరలిస్తున్నట్లు గమనించి వ్యాన్‌తోపాటు డ్రైవర్ నాగేంద్రబాబును అదుపులోకి తీసుకొని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో పేలుడు పదార్థాలు చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని తెలిపారు.

## ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ దాసరి హరిచందన



**దేవరకొండ, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన బుధవారం తనిఖీ చేశారు. దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపడుతున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే మండలంలో కొండభీమనపల్లి పరిధిలో ఉన్న గిరిజన మహిళ డిగ్రీ కళాశాల హాస్టల్ క్యాంపస్‌ను అకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్‌ల్లో ఉన్న సౌకర్యాలు, లైబ్రరీ, వంటశాల తదితర వాటిని తనిఖీ చేశారు. హాస్టల్ క్యాంపస్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కలెక్టర్ వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డిఓ శ్రీరాములు, తహశీల్దార్ సంతోష్‌కిరణ్, మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవరకొండలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**దేవరకొండ, మార్చి 20, ప్రభాతవార్త:**

రాష్ట్ర పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బుధవారం ఉదయం పట్టణంలో పలు వీధులలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డిఎస్‌పి గిరిబాబు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన మార్చ్ కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి రోడ్డుతో పాటు పలు వీధుల్లో కొనసాగింది. రాష్ట్ర పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. మార్చ్‌లో సిఐ నరసింహులు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# యాదాద్రిలో చక్రతీర్థ మహోత్సవం

**కొండపైన విష్ణు పుష్కరణలో స్వామివారి చక్రతీర్థంలో పాల్గొన్న భక్తులు**





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** విష్ణు పుష్కరిణిలో జరిగే చక్రతీర్థం కార్యక్రమంలో భక్తులకు అవకాశం కల్పించడంతో ఆనందోత్సాహాలతో స్నానం ఆచరించారు. స్వామివారితో స్నానం ఆచరించిన భక్తులు కొన్ని సంవత్సరాల తర్వాత స్వామివారితో చక్రతీర్థంలో పాల్గొనే అవకాశం కల్పించిన ఆలయ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం కొండపైన గల విష్ణు పుష్కరణలో చక్ర తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం స్వామివారి ఆలయంలో నిత్య ఆరాధనల అనంతరం ఉదయం మహా పూర్ణాహుతి చక్రతీర్థం కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు అర్షకుల బృందం వేద పండితులు పారాయణికులు అత్యంత వైభవంగా పూర్ణాహుతి వేడుకను నిర్వహించారు. అనంతరం స్వామివారి సేవ ఆలయ పురవీధులలో తిరుగుతూ తాళమేళాలతో సన్నాయి నాదాలతో భక్తుల కోలాహలాలతో భజనలు చేస్తూ లక్ష్మీనరసింహ గోవిందా అంటూ జయ జయ నాదాలు చేస్తూ కొండపైన గల విష్ను పుష్కరణకి చేరుకున్నారు. అనంతరం ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి విష్ణు పుష్కరిణి సంప్రోక్షణ చేసిన అనంతరం అర్చక స్వాములు విష్ణు పుష్కరణలో చక్రస్నానం ఆచరించే ఆ మహోత్సవ ఘట్టంలో లక్ష్మీ నరసిహ గోవిందా అంటూ స్వామివారి గోవింద నామాలు స్మరిస్తూ భక్తులు స్వామివారితో సహా పుణ్య స్నానాలను ఆచరించారు. ఈ చక్రతీర్థంలో పాల్గొన్న వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.. సాయంకాలం పుష్పయాగము దేవతో ద్వాసన దోపు ఉత్సవము కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన నల్లందిగల్ లక్ష్మీ నరసింహ చార్యులు అర్చకులు ఉప ప్రధానార్చకులు అర్చక బృందం వేద పండితులు పారాయనికులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ.భాస్కరరావు, డిఈవో భాస్కర్, ఏఈఓ రఘు, ఏఈఓ శ్రవణ్‌లతో పాటు ఆలయ అధికారలు ఆలయ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణన్

**పాల్గొన్న సిఎస్ శాంతి కుమారి**



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని బుధవారం సాయంత్రం తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ముందుగా కొండపైకి చేరుకున్న గవర్నర్‌కు, సిఎస్ శాంతి కుమారిలకు ఆలయ ఈవో భాస్కర రావు స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మి నరసింహ చార్యులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారి గర్భాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయు ముఖమండపంలో ఆలయ అర్చకులు గవర్నర్‌కు వేద ఆశీర్వచనం చేశారు. స్వామివారి ప్రసాదాలను సిఎస్ శాంతికుమారి, ఆలయ ఈవో భాస్కరరావు గవర్నర్‌కి అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ పురాతన గుడిని పూర్తిగా కృష్ణ శిలలతో అద్భుతంగా పునర్ నిర్మించారని, ఈ ఆలయం కొన్ని వేల సంవత్సరాల వరకు నిలిచి ఉండేలా నిర్మించారని కొనియాడారు. స్వామివారి గుడిలోకి అడుగుపెట్టగానే నా హృదయం భక్తితో నిండిపోయింది అని అన్నారు.








### ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల రూరల్, మార్చి 20,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకొని, ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ఆలయంలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి వేద ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్థానికులు ఉత్సవ కమిటి నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని తప్పనిసరిగా పెంపొందించాలన్నారు. ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. తిరుమలనాథ స్వామి వారి ఆశీస్సులతో ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి రైతులు సుభిక్షంగా ఉండాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి నిర్వాహకులతో పాలు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యనారాయణ అధ్యక్షతన మంల నూతన బీజేపీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీర కిషోన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో బూతు స్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని, పార్లమెర్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్‌ని మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. అలాగే నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శులుగా గజం సంతోష్, కర్రె శ్రీకాంత్, దేవరకొండ నారాయణ, మండల కార్యదర్శులు పసుల మహేష్, సుంచు శ్రవణ్, భోగ ఉదయ్, దొమ్మాట రాజు, మండల కోశాధికారి గంధమల్ల మహేష్, మండల కార్యవర్గ సభ్యులు తాడూరు వెంకటరామిరెడ్డి, భోగ నరసింహులు, కంకల సిద్ధులు, లక్ష్మీనరసింహా రెడ్డిని నియమించారు.

# ప్రశాంతంగా మత్స్యసహకార సంఘం ఎన్నికలు

మఠంపల్లి మార్చి 20 ప్రభాతవార్త

మఠంపల్లి మండలకేంద్రంలో మత్స్యసహకార సంఘం ఎని న్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి. మత్స్య సొసైటి భవనంలో మత్స్యసహకార సంఘం అధి కారుల సమక్షంలో ఉదయం 7 గం.నుండి మధ్యాహ్నం 1 గం.వరకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 281మంది సభ్ యులు ఉన్న ఈ సొసైటికి 9మంది డైరెక్టర్లు ఉంటారు. 9మంది డైరెక్టర్లలో మెజార్టీ మెంబర్లు మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, సెక్రటరీని, కోశాధికారిలను ఎన్నుకుంటారు. 9మంది డైరెక్టర్లకు గాను 7గురు పురుషులు, ఇద్దరు మహిళలకు రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. 9 మంది డైరెక్టర్లకుగాను 24మంది పోటీలో నిలవగా, గెలుపొందిన వారిలో త విడబోయిన నాగేశ్వరరావు, చింతల లక్ష్మినారాయణ, చింతల వీరబాబు, చాగంటి నర్సింహారావు, తుంగం వీరయ్య, తవిడబోయిన వీరయ్య, తవిడబోయిన కృష్ణ, కర్నె సైదమ్మ, బుడ్డి



సక్కుబాయమ్మలు 9మంది గెలుపొందారు. గురువారం ఎన్నికల అధికారుల సమక్షంలో మెజార్టీ డైరెక్టర్లు సహకార సంఘం అధ్యక్షుడిని ఎన్ను

# భగత్ సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి: ఏఐవైఎఫ్

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ భగత్ సింగ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ పిలుపునిచ్చారు. మోటకొడూర్ మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మండల కమిటీ బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం మాట్లాడుతూ.. భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన బాధ్యత సాలకులదేనని ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుక్ దేవ్‌ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా భీరకాయల మధు, ప్రధాన కార్యదర్శిగా బొలగాని అశోక్, మండల ఉపాధ్యక్షులుగా మారబోయిన దేవరాజు, హాజీ మస్తాన్, సహాయ కార్యదర్శిగా గట్టికొప్పుల శ్రీధర్, దామరి నర్సింహ్మా ఎన్నికయ్యారు. ఈ



కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహ్మద్ నహీమ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, జిబిలీకపల్లి పాండు, పిట్టల కర్ణాకర్, రేగు పాండు, బీరకాయల పరిశురాం, కట్కూరి దయాకర్, మారబోయిన నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండలంలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తాగునీటి సమస్యపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో రాబోవు వేసవికాలంలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఎలాంటి త్రాగునీటి సమస్య లేదని అన్నారు. రాబోవు కాలంలో సమస్య వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ బోర్లను గుర్తించి మోటార్లను రిపేరు చేపించాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ ప్రభుత్వ బోర్ల ద్వారా నీరు



సరిపోని ఎడల ప్రైవేటు వ్యక్తుల బోర్లను గుర్తించి లీజుకు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.ఝాన్సీ లక్ష్మీబాయి, తహసిల్దార్ దేశ నాయక్, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

రాష్ట్రంలో రెడ్డిల అభ్యున్నతికై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేసి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పేద మధ్యతరగతి రెడ్డి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా రెడ్డి సంఘం నాయకులు యాస లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రెడ్డి కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి రెడ్డి కుటుంబాలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు జిల్లాల శేఖర్ రెడ్డి, అనంతరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, నాగం లక్ష్మారెడ్డి, నోముల వెంకటరెడ్డి, యాస కిరణ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాముకుంట, బసంతపురంలో పోషన్ పక్వాడా కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజాపేట మండలంలోని పాము కుంట అంగన్వాడీ కేంద్రంలో రాజాపేట ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ అధ్యక్షతన తల్లుల సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ మంచి ప్రోటీన్లు, విటమిన్స్, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ప్రతిరోజు తల్లులు తీసుకుంటూ తమ బిడ్డలకు కూడా మంచి పోషకాహారాన్ని ఇవ్వాలని, ప్రతిరోజూ పిల్లల భోజనంలో ఏదో ఒక చిరుధాన్యంతో ప్రత్యేకమై వంటలు చేసి పిల్లలు ఇష్టంగా తినేటట్టు చూడాలని, వారికి చిరుధాన్యాల డిస్ప్లే ద్వారా వివరించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు శాంత, కళ్యాణి, కృష్ణ లీల తల్లులకు ప్రతి ఒక్కరూ అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని, . ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఆశా కార్యకర్తలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు. బసంతాపురం అంగన్వాడీ టీచర్ మంజుల అధ్యక్షతన అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం జరిగింది.



# మిర్యాలగూడ వార్త

## లారీ ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త



లారీ ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం..గూడూరు గ్రామంలో దేవాలయ విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొనేందుకు ఓ వృదు ద్రాలి నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డు దాటుతుండగా గుంటూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా అసుపత్రికి తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రేపు మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా

మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 22న జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ, డైరెక్టర్ షహలాబూతుల్‌లు బుధవారం తెలిపారు. హైద్రాబాద్‌కు చెందిన హైకీ, 24/7 ఎఐ కంపెనీల అధ్వర్యంలో జరిగే ప్రాంగణ నియామకాలకు బిటెక్, డిగ్రీపూర్తి చేసిన నిరుద్యోగ అభ్యర్థులు తమ ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు. వివరాలకు సెల్: 8520959390ను సంప్రదించాలన్నారు.

## కేఎన్ఎం కళాశాలకు ఉషపథకం కింద రూ.5కోట్లు మంజూరు

మిర్యాలగూడ, మార్చి 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.5కోట్ల పిఎం ఉషనిధులు మంజూరు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి బిక్షమయ్య బుధవారం తెలిపారు. ఈ నిధులతో అన్ని హంగులతో అధునాతన భవన నిర్మాణం చేపట్టి పూర్తి స్థాయిలో మౌలికవసతులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. లైబ్రరీ, సెమినార్‌హాల్, స్పోర్ట్స్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ గదులు ప్రత్యేకంగా నిర్మిస్తామన్నారు. నిధుల మంజూరుకు సహకరించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఉష ప్రాజెక్ట్ అధికారి సంధ్య, ప్రొఫెసర్ రాజేందర్‌సింగ్, యాదగిరి తదితరులకు అభినందనలు తెలిపారు

## కురుమ సంఘం మండల సహాయ కార్యదర్శిగా పెరపు శ్రీశైలం

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామానికి చెందిన పెరపు శ్రీశైలంకు ఇటీవల ఆలేరు మండల కురుమ సంఘం సహాయ కార్యదర్శిగా పెరపు శ్రీశైలం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహ కరించిన వారందరికీ తెలిపా రు. ఆలేరు మండల అధ్యక్షులకు సహకరిస్తూ, కురుమ సంఘం బలోపేతం కృషి చేస్తానని, ఆలేరు కురుమ సంఘం సమస్యల కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.



--

# శుద్ధ జలాలు అందక ఇబ్బంది పడుతున్న గ్రామాల ప్రజలు



పెన్‌పహాడ్,20మార్చి,ప్రభాతవార్త:
గత ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి రాష్ట్రంలోని ప్రజలకు శుద్ధ జలాలు అందించి ఫ్లోరిన్ మహమ్మారిని పారద్రోలడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ మంచినీరు వృధా అవుతోంది.ప్రతి రోజు ఇదే తంతు జరుగుతున్న ప్రధాన పైపులైన్ ద్వారా లీకేజ్ జరిగి గ్రామాల ప్రజలకు త్రాగునీరు అందక వేసవికాలం కావడంతో త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలకు శుద్ధ జలాలు అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలం అయ్యారు.పెన్‌పహాడ్ గ్రామంలోని చౌడమ్మగుండ్ల వెనుక మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ ఏర్పాటు చేసిన గ్యాస్ పైప్ వద్ద వ్యవసాయ మోటార్ కంటే అధికంగా వాటర్ లీకేజ్ అవుతోంది.ఇంత జరుగుతున్నా సంబందిత సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం.ఈ లీకేజి కారణంగా కింది గ్రామాలకు త్రాగునీరు అందకపోవడంతో అవస్థలు పడుతున్నారు.ఈ విషయాన్ని సంబందిత అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇలాంటి సిబ్బందిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని,వృధా అవుతున్న మంచినీటిని ఆపేయాలని, లీకేజి పైపుల మరమ్మత్తులు చేపట్టాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అనుమతి లేని నగదు పట్టివేత

పెన్‌పహాడ్,20మార్చి,ప్రభాతవార్త:
సరైన ఆధాలు లేకుండా నగదును తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం మండల పరిధిలోని ధూపాడ్ గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,పొనుగోడు గ్రామస్తులు ఆటోలో మోతే వెళ్లి వస్తుండగా,వారిని తనిఖీ చేయగా వారి వద్ద 94,200 రూపాయలు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ ఎలక్షన్‌కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేకుండా 50 వేల రూపాయలకు మించి అధిక మొత్తంలో డబ్బులు తీసుకెళ్లకూడదని తెలిపారు.నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు.లు కాట్ల వెంకన్న,మామిడి లింగయ్య,యర్రగాని నారాయణ,ఉయ్యాల మల్బూరు, యర్రగాని శ్రీను, పాండయ్య, యర్రగాని ఉపేందర్,లింగయ్య,సురభి సైదులు, ఎరుకల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఆత్మకూర్(ఎస్),20మార్చి,ప్రభాతవార్త:



శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఎస్పీ రవి అన్నారు. బుధవారం సమస్యాత్మక గ్రామాలైన ఆత్మకూరు(ఎస్), గట్టికల్,నెమ్మికల్ గ్రామాలలో పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు.అనంతరం ఎన్నికల నియమావళిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేవిదంగా సహకరించాలన్నారు.వాట్సప్, ఫేస్‌బుక్ గ్రూప్ అడ్మిన్‌లు జాగ్రత్తగా ఉండాలన్నారు. అభ్యంతరకర,అశ్లీలమైన,ఇతరుల మనోభావాలను కించపరిచేవిదంగా పోస్టులు చేసిన సభ్యుడితోపాటు గ్రూప్ అడ్మిన్‌పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ సైదులు, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ,సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరనున్న మాజీ జెడ్పిటిసి జెల్ల బిక్షపతి గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన మాజీ బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల బిక్షపతి గౌడ్ తన అనుచర వర్గంతో మూడు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయనున్నట్లు చెప్పారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

### నివాళులర్పించిన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ఆత్మకూర్(ఎస్),20మార్చి,ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం తుమ్మల పెనుపాడు గ్రామానికి చెందిన యర్రగాని వెంకన్న అనే గీత కార్మికుడు శనివారం తాటి చెట్టుపైనుండి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రగాయాలు అయ్యాయి.హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.కాగా బుధవారం గ్రామంలో మృతుడు వెంకన్న మృతదేహాన్ని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సందర్శించి,నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.వృత్తిపై ఆధారపడి జీవించే గీత కార్మికుడైన వెంకన్న కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.నివాళులర్పించినవారిలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు,ఉపాధ్యక్షులు అబ్బగాని భిక్షం,కమిటి సభ్యులు ,సోషల్ మీడియా కన్వీనర్ తండ రమేష్, ఆత్మకూర్ మండల అధ్యక్షులు నోముల వెంకన్న, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం -చామకూర అమరేందర్ రెడ్డి

మోటకొండూరు, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన ఐలీ సుశీల వారి కుటుంబాన్ని బుధవారం మాజీ సర్పంచ్ చామకూర అమరేందర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఓర్స్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ మొగులయ్య, ఎస్ఎస్ఎల్ మండల ప్రెసిడెంట్ బోడ మహేష్, చామకూర అంజిరెడ్డి, బోడ రాము, అయిలీ భరత్, ఐడి నరేష్, సిహెచ్.మల్లేశం, దడిగా అంజయ్య, సీసా ఉపేందర్, చామకూర సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## బిఎస్పీని వీడేదిలేదు

### ..మండల ఇన్చార్జ్ రణపంగ శ్రవణ్ పూలే

పెన్‌పహాడ్,20మార్చి,ప్రభాతవార్త:



బహుజన సమాజ్ వాది పార్టీని వీడే ప్రసక్తి లేదని ఆ పార్టీ మండల ఇన్చార్జ్ రణపంగ శ్రవణ్ పూలే అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు డా.ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరి సంగతి తెలిసిందేనని ,ఈ రాజీనామా నేపథ్యంలో మండలంలోని బిఎస్పీ కార్యకర్తలు,నాయకులు అయోమయానికి గురి కావాల్సి న అవసరం లేదని అన్నారు.ప్రవీణ్‌కుమార్ వెంట ఏ పార్టీలో చేరనని ఆయన తెలిపారు.దొరల జెండాలు మోసే దుస్థితి కరుడుగట్టిన బహుజనకారులకు ఉండదని ఎట్టిపరిస్థితుల్లో కూడా బహుజన సమాజ్‌పార్టీని వీడి ఏ ఇతర పార్టీల్లో చేరేదిలేదన్నారు. మహనీయులు పూలే, అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తానని అన్నారు.బహుజన సమాజ్ పార్టీ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు,కార్యకర్తలు రానున్న పార్లమెంటు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## నేడు మండల సర్వ సభ్యసమావేశం

పెన్‌పహాడ్,20మార్చి,ప్రభాతవార్త:



నేడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కారా ్యలయంలో మండల సర్వస ్భ్య సమావేశం నిర్వహిాంచ నున్నట్లు ఎంపిడివో వెంక టేశ్వం ాావు బుధవారం తెలిపాారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11గ ంటలకు ఎంపిపి అధ్యక్షతన నిర్వహించే సర్వసభ్య సమావేశం ప్రారంభం అవుతుందని,ఈ సమావేశానికి మండల,క్షేత్ర స్థాయి అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు,ప్రత్యేక అధికారులు సకాలంలో హాజరు కావాలని అన్నారు. సమావేశంలో గత మూడు నెలల ప్రగతి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు.

## మండల సాధన సమితి కేసు జూన్ 25 వాయిదా

రాజాపేట ప్రభాతవార్త:
రఘునాధపురం మండల సాధన కిమటీ 100వ రోజు రిలే దీక్ష సమయంలో పోలీసులు నమోదు చేసిన కేసుతో బుధవారం ఆలేరు కోర్టుకు 16 మంది సభ్యులు హాజరు కాగా తదుపరి విచారణ జూన్ 25 తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు.



# రాజాపేట, రఘునాధపురం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో నగర సంకీర్తన

## -ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు
## -మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, రఘునాధపుం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామివారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి(మఠం) ఆలయం, పుట్ట హనుమాన్ ఆలయంల ముందునుండి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ దర్శనాలు చేసుకున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రంలో తిరువీధి



సేవ చేస్తూ రామ నామ జపం చేశారు. ప్రధానాలయంలో మూలవర్లకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామార్చనలతో పూజలు గావించి, శివాలయంలో శ్రీ స్వామివారి దర్శనం చేసుకున్నారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్టమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్ శర్మ, బల్ల దామోదర్, ఆడెపు శేఖర్, నంగునూరు సోమయ్య, బిర్రు శ్రీనివాసులు, సట్టు నానీ, కూనూరు బిక్షపతి, పెద్ది సంతోష్ కుమార్, వేముల శ్రీమాన్, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్ శర్మ వివరించారు. ఆలయంలో కుటుంబ సభ్యుల పేరున దాత కుటుంబం సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని గోత్రనామాలతో అష్టోత్తర పూజలు ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. దేవతమూర్తులకు పూల మాలల అలంకరణ తాత ప్రసాదధాత రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన నంగునూరు వెంకటేష్ గౌడ్, నిర్మల వారి కుటుంబ సభ్యులు మణికంఠ, శివకుమార, సన్విత్‌లు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. గోత్రనామాలతో పూజలు చేశారు.




# ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఐలయ్య

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



బుధవారం ఉదయం రాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ బీరప్ప కామరాతి, మహంకాళి మరియు బుగ్గ పోచమ్మ దేవాయలానికి సొకోటు ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరుపు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గత అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లు రావాలి

## -రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ అయినా ఓట్ల కంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికంగా ఓట్లు వచ్చేలా ప్రతి కార్యకర్త, నాయకులు, ప్రతినిధులు కృషి చేయాలని రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఏ రకంగా అయితే మెజార్టీ ఇచ్చామో ప్రజాపాలనలో అంతకన్నా ఎక్కువ మెజార్టీ ఇచ్చే విధంగా గ్రామశాఖ



నాయకులు, మండల నాయకులు అన్ని అనుబంధం అధ్యక్షులు మహిళా నాయకులు కృతనిశ్చయంతో ఉన్నారని మహేందర్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండలాధ్యక్షులుగా తండ కృష్ణ గౌడ్ నియామకం

మోటకొండూరు, ప్రభాతవార్త:




బీజేపీ మండల అధ్యక్షులుగా తండ కృష్ణ గౌడ్‌ని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షులు పాశం భాస్కర్ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఉద్దేశంతో చేయడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన బీజేపీ మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు నా వంతు భారతీయ జనతా పార్టీకి కృషి చేస్తానని ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉండి సహాయ సహాకారాలు అందజేస్తామని అన్నారు. బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేమ్ నరెడిందర్‌రెడ్డిని కలిసిన నాగరిగారి

భువనగిరి, ప్రభాతవార్త :

భువనగిరి నూతనంగా ఎస్సీ కారొరేషన్, రాష్ట్ర ప్రభుత్వాన్ని విధ్యక్షులు టీఈసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షులు అండ్‌ని ఆయన నిఆసలో మర్యారేషన్ చైర్మన్ నాగరి ప్రీతంకలిసారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకు తోడ్పడాలని సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు ఆకాక్షించారు..



# గుడి నిర్మాణానికి విరాళం అందజేత

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో నూతన దుర్గామాత గుడి నిర్మాణం కోసం బుధవారం వట్టిపల్లి మొగ్గి మల్లయ్య రూ.50వేలను, కుళ్ళ సాయిలు రూ.10వేలను దుర్గామాత కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కుళ్ళ సిద్దులు, కుండే సంపత్, కుళ్ళ రాంనర్సయ్య, దొంతుల ఎల్లేష్, ఉత్త భాస్కర్, కోరుటూరి బాలయ్య, పల్లె మహేష్, వస్పరి బాలయ్య, బాలస్వామి, సుధాకర్, పవన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గుండాల ప్రభాతవార్త:

పశు ఐద్య శాఖ అందిస్తున్న ఏవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధికారి డాక్టర్ ప్రత్యూష అన్నారు. బుధవారం ఆమె మండలంలోని తుర్కలషారం, సుద్దాల గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాకుబ్, వి.ఎ్రపీణ్, గోపాలమిత్రులు గోవిఇంద్, నరేష్, శేఖర్, కృ తదితరులు పాల్గొన్నారు.



# సరిహద్దుల్లో పటిష్టమైన చెక్ పోస్టుల ఏర్పాటు



చింతలపాలెం మార్చి 20 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సరిహద్దుల్లో పటిష్టమైన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. బుధవారం మండలపరిధిలోని బుగ్గమాదారం వద్దఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా మండలంలో నాలుగుచోట్ల చెక్‌పోస్ట్‌లను ఆం ధ్ర సరిహద్దుల్లో పటిష్టంగా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుంటే తరలించే నగదు, ఇతర నగలు, సామాగ్రి సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ఎని ్నకల నిబంధనల మేరకు రూ.50 వేలకుమించి నగదు వెంట తీసుకువెళ్లకూడదని పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు తీసుకు వెళ్లేవారు తమ వెంట అందుకు సంబంధించిన పత్రాలు వారివద్ద ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీ కార్య క్రమంలో ఇతర పోలీస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవంతన్నా.....వస్తున్నా

## -నేడు విజయగర్వంతో వీరాభిమానిగా

**-సీఎంను చూసేందుకు మళ్ళీ కదిలిన పాదయాత్రకుడు**

**-మొక్కు తీర్చుకొని కాలినడకన ప్రజా భవన్‌కు వెళ్ళిన సతీష్**

**-గతంలో మోకాళ్ళపై నడక, పాదయాత్రతో గుర్తింపు**

**-ప్రజాపాలనకు దైవానుగ్రహం కలగాలని తపన**

నాగారం, మార్చి 20, ప్రభాతవార్త:-

కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రేమ, నాయకుల మీద అభిమానం....ఆ యువకుడిని కిలోమీటర్ల మేర కాలి నడకకు ప్రేరేపించింది. గుండెల నిండా నింపుకున్న జై కాంగ్రెస్ నినాదం.....నలనరాల్లో ఉరకలెత్తిన పార్టీ జెండా పౌరషం....కొండలు, గుట్టల మీదకు మోకాళ్ళతో నడిచి మొక్కులు చెల్లించేలా చేసింది. రాజకీయ నేపథ్యం లేని నిరుపేద కుటుంబంలో పుట్టి.....కాంగ్రెస్ పార్టీ నే తన జీవితంగా భావించి పట్టువదలని శ్రామికుడై అలుపెరుగని కార్యకర్తగా శ్రేనుల్లో నిరంతరం ఉత్సాహం నింపిన వైనం అసెంబ్లీ ఎన్నికల్లో హైలెట్‌గా నిలిచింది. అతడి పేరు దురుసోజు.సతీష్, సూర్యాపేట జిల్లా, నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన విశ్వబ్రహ్మణ యువకుడు. పేదరికం కారణంగా పదో తరగతి తర్వాత చదువుకునే చదువుకునే స్థోమత లేక కూలీగా వమారి కుటుంబ బాధ్యత చేపట్టాడు. వ్యవసాయ పనుల నుంచి వలస కార్మికుడిగా హైద్రాబాద్ నగరానికి చేరుకున్నాడు. చిన్న నాటి నుంచే జిల్లా కాంగ్రెస్ నాయకుల మీద ఇష్టంతో పార్టీ మీద అభిమానం పెంచుకున్నాడు. నాటి ప్రధాని ఇందిరమ్మ కుటుంబ త్యాగాలు...దేశం కోసం, పేదల కోసం చేసిన సేవలు తెలుసుకొని స్ఫూర్తిని పొందాడు. కాంగ్రెస్ పార్టీనే సొంత ఇంటిలా భావించాడు. ఓ వైపు కుటుంబ పోషణ కోసం శ్రమిస్తూనే...మరో వైపు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు. ఈ క్రమంలో జీవనోపాధితో పాటు పార్టీ ప్రచారం కోసం ఆటో కొనుగోలు చేశాడు. తన అభిమాన నాయకుడైన రేవంత్ రెడ్డితోనే ఆటో ప్రారంభోత్సవం చేయించాడు. నాటి ఫోటోలను, వీడియోలను తన జీవితంలో అరుదైన జ్ఞాపకాలుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. పేదల పక్షం కాంగ్రెస్ జెండా...అణగారిన వర్గాలకు మన నాయకుల అండ అంటూ పోస్టర్లు, ఫ్లెక్సీలతో ఊరూరా ప్రచారం చేశాడు. వచ్చిన ఆదాయంలోనే కొంద భాగం పార్టీ కోసం ఖుర్చు చేస్తూ స్థానిక నేతలతో మమేకమై పార్టీ జెండా మోశాడు పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజా ఆశీర్వాదంతో పాటు దైవానుగ్రహం అవసరమని భావించాడు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మోకాళ్ళపై నడిచి వచ్చి దర్శనం చేసుకుంటానని దేవుళ్ళకు మొక్కాడు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రముఖ దేవ స్థానాలకు పాదయాత్రగా వెళ్ళి కొబ్బరికాయలు కొట్టాడు. రేవంత్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చూడాలని ఆకాంక్షిస్తూ హైదరాబాదులోని గాంధీ భవన్ నుంచి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి కాలినడకన వెళ్ళి మొక్కు తీర్చు కున్నాడు. అలాగే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండపైకి మెట్ల మార్గంలో మోకాళ్ళపై నడిచి వెళ్ళి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని అహర్నిశలు తన వంతుగా దైవ అనుగ్రహం కోసం తపించాడు. వర్ధమాన్ కోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల బుచ్చిబాబు సహకారంలతో ఉమ్మడి నల్లగొడ జిల్లా రాష్ట్ర నేతలు కోమటిరెడ్డి బ్రదర్స్, పటేల్ రమేష్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ పాదయాత్రలు చేపట్టాడు దాదాపు నాలుగేళ్ళుగా ఎక్కని గుడి మెట్టు లేదు....మొక్కని దేవుడు లేడు అన్నట్టుగా నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం తపించాడు. ఎట్టకేలకు అంతిమంగా తన చికరాల కోరిక రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో నెరవేరిందని ఆనందపడ్డాడు. ఈ నేపథ్యంలో ఈ రోజు మళ్ళీ తన అభిమాన నాయకుడిని సీఎం హోదాలో ప్రత్యక్షంగా చూడాలని ఉప్పల్ నుంఇచ ప్రజాభవన్‌కు పాదయాత్ర చేశాడు. ఆయన స్ఫూర్తిగా తన వంతు ప్రజాపేవ కోసం పాడుపడతానని ఈ సందర్భంగా సతీష్ విలేకరులకు చెప్పాడు. కాంగ్రెస్ పార్టీ పాలనలో సకాలంలో వర్షాలు కురిసి, ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలిన మరోసారి కాలినడకన భద్రాచలం రామచంద్రమూర్తిని దర్శించుకుంటానని చెప్పాడు. తనకు అనునిత్యం సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన ఆకుల బుచ్చిబాబు, పటేల్ రమేష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్‌స నాయకత్వంలో అత్యధిక స్థానాలు సాదించి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆకాంక్షించాడు.



## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం

## - జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్

నిడమనూరు, మార్చి 20, ప్రభాతవార్త

ః ఎన్నికల సమయంలో పలు పార్టీల నేతలు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం నిడమనూరు తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ˇమయంలో అన్ని పార్టీల నాయకులు, అధికారులు ఎన్నికల నియమనిబంధనలు పాటించి అధికారులకు సహాకరించాలని అయన సూచించారు. పలు పార్టీల నాయకులు ఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న వీరయ్య, మారయ్య, నాగిరెడ్డి, సత్యపాల్ తదితరులు ఉన్నారు.



## శుభకార్యంలో పాల్గొన్న ఎంపీపీ దంపతులు

కొండమల్లేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన జబ్బు వెంకటయ్యకలమ్మల రెండవ కుమార్తె రాణిరాముల వివాహ నిశ్చితార్థ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడి ్డ హాజరై కాబోయే వధూవరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, వేమన్‌రెడ్డి, ఎంపీటీసీ రమావత్ రాణిరాజునాయక్, మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, ఏరుకొండ రాము, బోడ యాదయ్య, మంగ్యానాయక్, తోటపల్లి కిరణ్, పిల్లి కృష్ణ, సునమోని యాదయ్య, మావిళ్ల యాదయ్య, జాల బుచ ్చయ్య, ఏరుకొండ సైదులు, మావిళ్ల శేఖర్, పిల్లి సత్యనారాయణ, మహేందర్, రమావత్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 20 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీన రసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనాంాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు మార్చి 20 ప్రభాతవార్త

స్థానిక శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరసా ్వమివారి ఆలయంలో బుధవారం సందర ్భంగా గణపతి సహస్ర నామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఏహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

చింతలపాలెం మార్చి 20 ప్రభాతవార్త



మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో అరుణోదయ పాఠశాలలో చదువుతున్న 45మంది పేద విద్యార్థులకు బుధవారం ఏహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి రూ.2,94,000లు స్కాలర్‌షిప్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నతశి ఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు సైదులు, దొంగల కార్తీక్, శ్రీనివాసరెడ్డి, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# తిరుమలగిరి మున్సిపల్ చైర్పర్సన్‌కు నెగ్గిన అవిశ్వాసం

తిరుమలగిరి, మార్చి 20, ప్రభాతవార్త:-





తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ పోతరాజు రజినిపై ప్రవేసపెట్టిన అవిశ్వాసం తీర్మానం బుదవారం నెగ్గింది. ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్, ఆర్డీవో వేణు మాధవరావు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్ సభ్యులకు గాను 12 మంది సభ్యులు చైర్మన్ రజినిపై అవిశ్వాసానికి చేతులు లేపగా అవిశ్వాసం నెగ్గింది. మున్సిపాలిటిలో 15 మంది సభ్యులకు టీఆర్ఎస్ కౌన్సిలర్లు 10 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఐదుగురు కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరు బీజేపికి వెళ్ళిపోగా నలుగురు కాంగ్రెస్ కౌన్సిలర్ టిఆర్ఎస్‌కు చెందిన చైర్మన్, వైస్ చైర్మన్ మరో కౌన్సిలర్‌తో కలిపి ముగ్గురు తప్ప మిగిలిన టిఆర్ఎస్ కాంగ్రెస్, బిజేపి కౌన్సిలర్లు ఏకమై చైర్మన్ రజినిపై అవిశ్వాసం పెట్టారు. 12 మంది అవిశ్వాసానికి చేతులు లేపగా అవిశ్వాసం ఈజీగా నెగ్గింది. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల తర్వాత వైస్ చైర్మన్ ఎస్ రఘునందన్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా చైర్మన్‌కు చేతులెత్తిన విధంగా 12 మంది కౌన్సిలర్లు రఘునందన్ రెడ్డిపై అవిశ్వాసానికి చేతులెత్తగా వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం కూడా నెగ్గింది. ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియల్ సభ్యుడిగా ఎమ్మెల్యే మందుల సామేలు కూడా హాజరైనారు. మున్సిపాలిటిలో చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గిందని ఆర్డీవో వేణు మాధవరావు ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.

# బిజేపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

తిరుమలగిరి, మార్చి 20, ప్రభాతవార్త:-



రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజేపి అభ్యర్థిగా బరిలో ఉన్నాడని తనను గెలిపించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కోరారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో వివిధ కుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే బిజేపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు. లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆ నెంబర్ ఇసుక మాట్లాడాలన్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకోస్తే ప్రజలకు కష్టాలు వచ్చాయని చాలా చోట్ల పొలాలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో తాను భవనగిరి పార్లమెంట్ ఎంపీగా భవనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. బీబీనగర్‌లో ఎయిమ్స్ మోడీ గారితో మాట్లాడి ఏర్పాటు చేశానని తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో పాల్గొన్నానని చెప్పారు. ఇసుక మాఫియాను ఎదిరించి బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చానని తెలిపారు. తుంగతుర్తి మల్లంపల్లి జాతీయ రహదారి తానే అభివృద్ధి చేశానని తెలిపారు. మరోసారి అవకాశంల ఇచ్చి గెలిపిస్తే ట్రిబుల్ ఆర్.ఎం.ఎం.టి.సి ఏర్పాటు చేసిస్తామని తెలిపారు. గతలంఒ సొంత ఖర్చులతో ఎల్ఐసి చేసి చనిపోయిన వారికి చేయూత అందించానని భవనగిరి పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేంజ్ చూపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అద్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, రాష్ట్ర కౌనిల్‌షల్ మెంబర్ దీన్ దయాల్, మేడబోయిన యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఐకమత్యంగా పోరాడాలి

## కొత్తపల్లి రేణుక పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి

తుంగతుర్తి, మార్చి 20 ప్రభాతవార్త:



దేశంలో మునుపెన్నడు లేని విధంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వ పాలనలో ఫాసిస్టు, మనువాద విధానాలు పెరిగిపోయి అమాయక ప్రజలు బలవుతున్నారని, దీనికి వ్యతిరేకంగా మహిళలు చైతన్యవంతంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సభను బోయిని నాగమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కాని విద్య, ఉపాధి, వేతనాలలో ఇలా అడుగడుగునా అన్నింటిలో స్త్రీలు వివక్ష ఎదుర్కొంటూనే ఉన్నారన్నారు. మహిళా సంక్షేమం కోసం చట్టాలు ఎన్ని చేసినా దేశంలో రాష్ట్రంలో మహిళలు దాడులకు, హత్యలకు బలవుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల, శ్రమజీవుల ఆదాయం మాత్రం ఒక్క శాతానికి పడిపోయిందన్నారు. ఇది కాకులను కొటి ట గద్దలకు పెట్టిన చందంగా ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల ధరలు ఎప్పుడు లేనంతగా 30శాతం నుండి 50శాతం వరకు పెరిగాయన్నారు. దేశంలో మహిళలు, వివిధ వర్గాల, వృత్తుల ప్రజలు సమస్యల సుడిగుండంలో ఉంటే వికసిత భారత్, అచ్చేదిన్ అంటున్నారు. మోడీ పేదరికం, కరువుకు గురయ్యే ప్రజలు కేవలం 5శాతం మాత్రమే పేదరికంలో ఉన్నారని ఆయన పాలనకు కితాబు ఇచ్చుకుంటున్నారన్నారు. బీజేపీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక, కార్పోరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న విధానాలను గురించి ప్రజానికం ఆలోచించకుండా, ప్రశ్నించకుండా అయోధ్య రామాలయాన్ని ఉపయోగించుకుంటున్నాడన్నారు. చిత్తం శివుడి మీద భక్తి చెప్పుల మీదన్న చందంగా ఉందన్నారు. బాలరాముడి ప్రాణ ప్రతిష్టపై నిష్ట కంటే మోడీ మళ్లీ అదిష్టాన ప్రతిష్టే అధికార పీఠమెక్కే ప్రయత్నమే అయోధ్య అంతర్యం అని అన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉండే ప్రజల్లో కలహాలు సృష్టిస్తుంది బీజేపీ ప్రభుత్వం అన్నారు. మతం అనే మత్తుమందు వ్యాప్తి చేసి దేశ ప్రజానీకాన్ని మాయ చేస్తున్నారన్నారు.గత సంవత్సరం రైతాంగం చేసిన ఉద్యమానికి తలొగ్గిన మోడీ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తామని మాట తప్పాడన్నారు. దీనితో రైతాంగం మలిదశ ఉద్యమానికి సిద్ధమయిందన్నారు. మోడీ మొండి వైఖరి అవలంభిస్తూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపై లాఠీ తూటాలను ప్రయోగిస్తున్నారన్నారు. రైతులేనిదే రాజ్యం లేదన్నారు. మోడీ రోటి, బాటీ తినాలంటే అంబానీ, అదానీ కరెన్సీతో కడుపు నిండదన్నారు. మతోన్మాదంతో ప్రజలను విభజించి, పాలించే దుర్మార్గపు పాలనను ఎండగట్టాలన్నారు. మోడీ ప్రభుత్వమనుసరించే మతోన్మాద, ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా పోరాడుదామన్నారు. అందుకే మన హక్కులను లౌకిక ప్రజాసా వ్యామ్యాన్ని కాపాడటం కోసం వచ్చే ఎన్నికలల్లో మతోన్మాద బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కోణతం నర్మద, జీడి అరుణ, గుండాల నీలమ్మ, పేర్ల మల్లమ్మ, కలమ్మ, బయ్యు పద్మ, జలగం పద్మ, గంగ సోమక్క, భాగ్యమ్మ, మైన రాములమ్మ, వెంకటమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.




# పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

పెద్దవూర, మార్చి 20 ప్రభాతవార్త:

జీవితంలో పదో తరగతి తొలిమెట్టు లాటిందని విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాసి మంచి గ్రేడ్ సాధించాలని పెద్దవూర జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు తరి రాము సూచించారు. పాఠశాల విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు. పరీక్షకు ముందు ఒత్తిడి తగ్గ ించే పనులను చేయాలని తెలిపారు. ఇష్టపడే ఏదైనా చేయడం వల్ల మీరు ప్రశాంతంగా ఉండడానికి సహాయపడుతుందని అన్నారు. పరీక్ష హాల్‌కు వెళ్లే ముందు ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని తెలిపారు. పరీక్షలు చదివిన విషయాలు గుర్తుకు తెచ్చుకుని మంచిగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.

# మెడికల్ క్యాంపుకు మంచి స్పందన

## మెడికల్ ఆఫీసర్ ఉషారాణి

కొండమల్లేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి మెడికల్ క్యాంపును నిర్వహించారు. గ్రామంలో జ్వరం, దగ్గు, జలుబు, పంటి నొప్పులు గల వారికి మలేరియా, డెంగ్యూ జ్వర పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులు అందజేశారు. 100మంది క్యాంపుకు హాజరుకాగా అందులో అవసరమైన 35మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ జబ్బార్, సీహెచ్‌వో అన్నమ్మ, హెచ్ఈవో హవీల్‌కుమార్, హెచ్ఎస్ రాణి, ఏఎన్ఎం తిరుపతమ్మ, స్వాతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోషక పదార్థాలు అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు

## సీడీపీవో ఉదయ

కొండమల్లేపల్లి, మార్చి 20 ప్రభాతవార్త:

పోషక పదార్థాలు అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో ఉదయ అన్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సెక్టార్ లెవల్‌లో పోషణ పక్షంలో భాగంగా బుధవారం సీడీపీవో ఉదయం పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు వందశాతం పౌష్టికాహారం అందించి రక్తహీనత లోపాన్ని అదిగమించాలని ప్రభుత్వ పోషణ పక్షం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మూడు సంవత్సరాల లోపు పిల్లల బ్రెయిన్ పెరుగుదల శారీరక అభివృద్ధి ఎలా జరుగుతుందని అ ందుకు మన ఇంట్లో తల్లుల పాత్ర చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యత వాటిలో ఉండే పోషక విలువల గురించి తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధా మాట్లాడుతూ ఎండకాలం కాబట్టి పిల్లల పౌష్టికాహారం మంచినీరు అంగన్‌వాడీ సెంటర్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించారు. కార్యదర్శులు గిరిజ, జయేందర్, సురేష్, కోటేష్, అంగన్‌వాడీ టీచర్స్, కోట్ల శోభ, జ్యోతి, మాణిక్యమ్మ, వెంకటమ్మ, సెక్టార్ పరిధిలోని టీచర్లు, ఆశావర్కర్ల సంఘ బృంద సభ్యులు, పాల్గొన్నారు.



# నృసింహాలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఉదయం వేళలో దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు ఉదయం వేళలో యజ్ఞాచార్యులు, కందాల పురుషోత్తం చారి ఇంటికి వెళ్లి మంగళ వాయిద్యాలతో ఆయనను ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీంధర్‌లు ఆలయ అర్చకులకు దీక్ష వస్త్రాలను అందజేశారు. తదుపరి దేవాలయంలో అర్చకులు కలశపూజ, విశ్వక్సేన, వాసుదేవ, పుణ్యావచనం, కలశ స్తాపన అంకురార్పణ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా గురువారం నిర్వహించనున్న శ్రీ స్వామివారి కళ్యాణోత్సవానికి పుట్ట బంగారం కోసం సాయంత్రం వేళలో యోగ, ఉగ్ర, వెంకటేశ్వర స్వామివార్ల ఉత్సవ మూర్తులను ఆలయం నుండి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామి వార్ల ఉత్సవ మూర్తులను చింతామణి చెరువు సమీపాన గల వేదికపై ఆసీనులను చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారు ఓల్డ్ టిటిడి వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. అర్చకులు మరోసారి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పుట్ట బంగారాన్ని సేకరించారు. తదుపరి ఊరేగింపుగా దేవాలయానికి చేరుకున్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూజా కార్యక్రమంలో



పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ, స్థానిక సిఐ రాం నరసింహారెడ్డి, ఎస్సైలు ఉదయ్‌కుమార్, ఉమాసాగర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలు, పిల్లల ఆహారపు అలవాట్లపై అవగాహన



గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని రంగధామునిపల్లి, కొన్నపల్లి అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత బాలింతలకు, పిల్లలకు ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు గర్భం ధరించిన నుండి పది నుండి పన్నెండు కిలోల బరువు పెరగాలని ప్రతి రోజు ఒక గంట విశ్రాంతి తీసుకుంటూ ఆకుకూరలు, బీట్‌రూట్, క్యారెట్‌లు గింజ ధాన్యాలు బెల్లం, పల్లీలు, ఆహారంలో తీసుకోవాలని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ తార, ప్రధానోపాధ్యాయురాలు హేన, ఎఎన్ఎం చిలుకమ్మ, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, రాజేశ్వరి, ఆశావర్కర్ రమ గర్భవతులు, బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## మంకీ గన్‌లకు భలే గిరాకి



ధర్మపురి, ప్రభాతవార్త :

కోతుల బెడద నివారణ కోసం ప్లాస్టిక్ పైప్‌తో తయారు చేసిన మంకీ గన్‌లను ధర్మపురి క్షేత్రంలో గత రెండు రోజుల నుండి కొందరు వ్యక్తులు విక్రయిస్తుండగా, స్థానికులు అధిక సంఖ్యలో వాటిని కొనడంతో మంకీ గన్‌లకు గిరాకీ పెరిగింది. గత కొన్ని సంవత్సరాల నుండి ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంటుండగా వాటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాస్టిక్ పైప్‌తో తయారు చేసిన గన్‌లలో కార్బోహెడ్ ముక్కను వేసి పేల్చితే పెద్ద శబ్దం వస్తుండడంతో కోతులు భయపడి పారిపోతున్నాయి. దాంతో మంకీ గన్‌లను కొనడానికి స్థానికులు ఆసక్తి చూపుతున్నారు.

## చెక్ పోస్ట్ వద్ద నగదు పట్టివేత



ఇబ్రహీంపట్నం, మార్చి 20, ప్రభాతవార్త:-

జిల్లా సరిహద్దు గల గండి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌లో ఇబ్రహీంపట్నం ఎస్సై అనిలళ్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేయగా నిర్మల్ జిల్లా లోంకేశ్వర మండల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన తీగల భరత్ గౌడ్ జమ్మికుంటకు వెలుతుండగా బండలింగాపూర్ చెక్‌పోస్ట్ వద్వ ఎస్సై అనిల్ తన సిబ్బందితో తనిశీలు చేయగా ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రెండు లక్షల రూపాయలను సీజ్ చేసినట్లు తెలిపారు. అంతకముందు కరీంనగర్ జిల్లాకు చెందిన కోట శ్రీనివాస్ నిజామాబాద్ నుండి కరీంనగర్‌కు వెలుతుండగా చెక్‌పోస్ట్ వద్ద తనికీ చేయగా 53,000 రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తన వద్ద ఉండటంతో పోలీసులు సీజ్ చేశారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు విలువ కీలకం

కొడిమ్యాల, ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పిజి కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో ఐదవ రోజు బుధవారం శ్రమదాన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాయి నగర్‌లోని వీధులలో గల చెత్త చెదారాలని, వ్యర్థ పదార్థాలను, పిచ్చి మొక్కలను తొలగించారు. సాయిబాబా దేవాలయం దాని పరిసరాలను శుభ్ర పరిచారు. కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఈ. మనోహర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూనిఫాం లేని సైనికులను కొనియాడుతూ సమాజంలో ఓటరు చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కొడిమ్యాల గ్రామంలో ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్. గోపికృష్ణ, కె. సతీష్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ జి. జీవన్‌రెడ్డి, ఎంపిటిసి మహేష్, అధ్యాపకులు డ్రా అలీఖాన్, శ్రీనివాస్, సాగర్, శ్రీనాథ్, మోహన్, ప్రసాద్, మహేంధర్, జాశ్వంత్‌సింగ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పుస్తె, మెట్టెలు అందజేత

తంగళ్ళపల్లి, మార్చి 20, ప్రభాతవార్త:-



తంగళ్ళపల్లి మండలం బాల మల్లు పల్లె ఎడ్ల వాణికుంట గ్రామంలో రాధారపు కవిత మల్లేశంల కూతురి వివాహానికి కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె, మెట్టలు అందజేశారు. పాల డైరీ సూపర్వైజర్ అనంతరెడ్డి, అద్యక్షుడు రాజేశం, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డిలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం

### నేడు రథోత్సవం, జాతర

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వెల్ది గ్రామంలోని శ్రీచెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా బుధవారం నిర్వహించారు. చెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభిషేకం హోమం ప్రత్యేక పూజలు చేశారు. చెన్నకేశవస్వామి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో దేవాలయం అంతా భక్తులతో కిటకిటలాడింది. కళ్యాణ మహోత్సవానికి ఆలయం ఆవరణమంతా రంగురంగు పువ్వులతో అందంగా అలంకరించారు. గురువారం చెన్నకేశవస్వామి రథోత్సవం, జాతర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ విశ్వనాథచారి, గౌరవ అధ్యక్షుడు కిషన్‌రావు, ఎంపీటీసీ రుద్రవరం పద్మప్రభాకర్, మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు తాల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు కోలా లక్ష్మీవీరేశం, లక్ష్మీరాంచంద్రరావు, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోల రమేష్, కోశాధికారి గంప చంద్రమొగిలి, కార్యవర్గ సభ్యులు నగునూరి ప్రవీణ్‌కుమార్, వీరగోని వరలక్ష్మీ, బాలసాని భాగ్యలక్ష్మీ, ఏలగందుల రామకృష్ణ, పప్పు మొండయ్య, పప్పు లక్ష్మయ్య, పినమల్ల కొమురయ్య, గడమల్ల నర్సింగం, తగరపు రమేష్, ననువాల ప్రభాకర్, పప్పు సత్తయ్య, మహిళలు పాల్గొన్నారు.

## ఓల్డ్ హైస్కూల్‌లో క్విజ్ పోటీ అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :




జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్‌లో స్వీప్ ఓటర్ అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి ముగ్గులతో అలంకరించి ర్యాలీ నిర్వహించి ఓటర్ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటుపై అవగాహన కలిగి ఉండాలని ఓటర్స్ ఎడ్యూకేషన్‌లో భాగంగా ప్రతి ఓటర్‌ను భాగస్వామ్యం చేసే విధంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని 100 శాతం ఓటింగ్ చేయాలని ఎలాంటి ప్రలోబాలు లేకుండా భయం లేకుండా బేధ భావం లేకుండా ఓటింగ్ చేయాలని ఓటు వేయాలని ఓటు యొక్క విలువను తెలుసుకొని ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముగ్గులు వేసి ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోధ్యాయులు వి. రజిత, ఉపాధ్యాయులు బోనగిరి దేవయ్య, కె. పద్మ, ఆనందరావు, సూర్యప్రకాష్, విద్యాదేవి, అరుణ, అనిత, సురేంధర్, మల్లికార్జున్, హరిత, శ్రీనివాస్, రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రైతు రక్తదానం

రాయికల్, ప్రభాతవార్త

రాజనగరం గ్రామానికి చెందిన జిన్న మల్లేశం రక్తహీనతతో జగిత్యాల మణికంఠ ఆస ప్రత్రిలో చేరారు. ఆయనను పరీక్షించిన వైద్యులు ఏబీ -పాజిటివ్ రక్తం అవసరమని తెలుపడంతో మండలంలోని ఆలూర్ గ్రామానికి చెందిన కిసాన్ సంఘ్ జిల్లా నాయకులు మెక్కొండ రాంరెడ్డి రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన రాంరెడ్డిని మిత్రులు బండారి వెంకటేష్, నల్లాల తిరుపతి, మల్లారెడ్డి రాజులు, ఆస్పత్రి వైద్యులు, రోగిబంధువులు అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు అలసత్వం వహిస్తే సహించేది లేదు







**మొదటి పేజీ తరువాయి**

అనంతరం ఆయన ధాన్యం కొనుగోళ్ల వివరాలను, రైతులకు అందుతున్న ధరలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లతో స్థానిక ఎమ్మెల్యే, వివిధశాఖల అధికారులు పలు సందర్భాల్లో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేసినప్పటికీ మిల్లర్ల వ్యవహార శైలి ఎలాంటి మార్పు రాలేదని రైతులను ఇబ్బంది పెడితే మిల్లులను సీజ్ చేస్తామన్నారు. ధాన్యం కొనుగోళ్లలో నిలిపివేసిన స్థానిక మహర్షి మిల్లును సీజ్ చేయాలని అధికారలను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు ప్రభుత్వమే అన్ని విధాల అండగా ఉంటుందని, మీరు సైతం రైతులకు మేలు చేసేలా ప్రయత్నించాలన్నారు. తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లుల వివరాలను అధికారులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్), డిసిసి శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, గోదాల జానకిరాంరెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి జిందా, చలపతిరావులున్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండల ఎంపిటిసిలు కట్టెబోయిన వెంకటరమణవెంకన్నయాదవ్, అవుల రజితదేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్ చల్లా నాగమ్మ,రవికుమార్, గాయం రజిత-ఉపేందర్‌రెడ్డి, నాయకులు మంత్రికి స్వాగతం పలికారు.

**మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్‌ఆర్ ప్రత్యేక పూజలు:** మిర్యాలగూడ మండలంలోని గూడూరు, వెంకటాద్రిపాలెంలో గ్రామాల్లో శ్రీ సీతారామాంజనేయస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం, శ్రీవిజయగణపతి, అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర, సుబ్రహ్మణ, అంజనేయ, నవగ్ర మండప సహిత శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్)లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని అలయ పూజారులు, నిర్వాహక కమిటి సభ్యులు అలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధుసమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మాజీ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ దైద సంజీవరెడ్డి, ఇంద్రారెడ్డి, కట్టెబోయిన రామలింగయ్యయాదవ్, బొంగరాల మట్టయ్య, వెంకన్నయాదవ్, దేవాలయ చైర్మన్ గడగోజు చంద్రశేఖర్, నాగార్జునాచారి, సజ్జల రవీందర్‌రెడ్డి, బారెడ్డి అశోక్‌రెడ్డి, గడగోజు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ భూమి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ఆలేరు, ప్రభాతవార్త:** ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో దుర్గమ్మ తల్లి నూతన నిర్మాణ భూమి పూజలో కార్యక్రమంకు బుధవారం ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. పూజారిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుడి ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ముదిరాజు సంఘం అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణ, కుండే సంపత్, వట్టిపల్లి మొగిలి మల్లయ్య, సిద్ది మల్లయ్య, సిద్ది రాజు, లక్ష్మణ్, కుక్క సత్తయ్య, సిద్దులు నర్సింహులు, వెంకటేష్, శ్రీశైలం, రాంనర్సయ్య, అంజయ్య, జహంగీర్, సాయిలు, జంపాల శ్రీనివాస్, అంజయ్య, జెట్టా బాలనర్సయ్య, కమ్మంపల్లి శ్రీరాములు, వస్పరి స్వామి, బాలయ్య, బాలస్వామి, బాల నర్సయ్య, భాస్కర్, గౌడ సంఘం అధ్యక్షులు పల్లె మహేష్, నర్సయ్య, పర్శి, సంగి నాగరాజు, సుధాకర్, రాజేష్, భాస్కర్, పవన్, కర్రె జగన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో ఉంటాం... ప్రజల కోసం పనిచేస్తాం

- మళ్లీ అధికారంలోకి వస్తాం
- నాడు నాణ్యమైన 24గంటల ఉచిత కరెంట్ ఇచ్చాం
- నీళ్లు లేక పొలాలు ఎండుతుంటే పట్టించుకోని ప్రభుత్వం
- పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలి
- మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి



**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 20 ప్రభాతవార్త :** ప్రజలతో ఉంటాం... ప్రజల కోసం పనిచేస్తాం వారి మద్దతుతో మళ్లీ అధికారంలోకి వస్తాం అని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి బిఆర్‌ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయం లో రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. నేడు రాష్ట్రంలో కరెంట్ సమస్యలు ఎలా ఉన్నాయో రైతులు, ప్రజలు గమనించాలన్నారు. ఎడమ కాలువ ప్రాంతంలో నల్లగొండ జిల్లాలో రైతులు పొలాలు ఎండి ఆందోళన చెందుతుంటే ఇతర ప్రాంతాలకు సాగర్ నీళ్లు అందిస్తున్న చేతగాని మంత్రులు జిల్లాలో ఉన్నారన్నారు. నేడు రాష్ట్రంలో ఉన్న కరువు కన్నా పాలకులు సృష్టిస్తున్న కృత్రిమ కరువు ఎక్కువగా ఉందన్నారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కుంగితే భూతద్దంలో చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద రైతులకు నీళ్లు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వంగా ఎద్దేవా చేశారు. పంటలు ఎక్కువగా పండితే రైతులకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వం ఆలోచిస్తుందని విమర్శించారు. రూ.35 వేలకోట్ల ఆదాయం ఉన్న రైతుబంధు రుణమాఫీ ఇంతవరకు ఎందుకు ఇవ్వ లేదని రైతులకు సమాధానం చెప్పాలన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు నిలిపివేయాలని ఎన్నికల సమయంలో ఫిర్యాదుచేసి కోరిన నేతలు నేటి కాంగ్రెస్ పాలకులు అన్నారు. రైతులు, ఆటోడ్రైవర్లు ఇలా అనేక వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ వ్యతిరేకత మొదలైంది. ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంకు త్వరలో అందరు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి పార్టీ ఇంఛార్జ్‌ను నియమించడం జరుగుతుందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ ఒకరిద్దరు నాయకులు పార్టీ వీడినంత మాత్రాన నాయకులు, కార్యకర్తలు అధైర్యపడవద్దని, జిల్లా, రాష్ట్ర నాయకత్వం ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామన్నారు. నియోజకవర్గ ప్రజల చైతన్యం ఓట్ల రూపంలో రాబోయే ఎంపి ఎన్నికల్లో చూపించాలన్నారు. సమర్థుడైన నేతని హుజూర్‌నగర్ పార్టీ ఇంఛార్జ్‌గా నియమించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ముందుగా మాట్లాడిన పలు మండల పార్టీల నాయకులు నియోజకవర్గ ఇంఛార్జ్‌ను నియమించాలని, కార్యకర్తలకు రక్షణగా ఉండాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, జడ్‌పిటిసిలు కొప్పుల సైదిరెడ్డి, జగన్‌నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్లచెరువు పార్టీల అధ్యక్షులు అరి బండి సురేష్, అంజిరెడ్డి, కృష్ణనాయక్, ఇరుగు పిచ్చయ్య, బసవయ్య, నాయకులు అప్పిరెడ్డి, చిన్నబోయిన సైదులు, కడియం వెంకటరెడ్డి, నరిసింగ్ వెంకటేశ్వర్లు, దొడ్డ నర్సింహారావు, వేములూరి రంగాచారి, బెల్లంకొండ అమర్, సర్పంచ్‌లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

